# దీపావళి

## శ్రీ మహాలక్ష్మీ సాధనా రహస్యము



నమస్కరోమి

అంతర్జాల త్రైమాసిక పత్రిక

MUDRA IMPRESSIONS

ప్రచురణ

ముద్ర ఇంప్రెషన్స్, విజయవాడ

# దీపావళి - శ్రీ లక్ష్మీ సాధనా రహస్యము

ఓం గం గణపతయే నమః । ఓం శ్రీ లక్ష్మీ దేవ్యై నమః

శ్లో॥ సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే! శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే॥

మన హిందూ సాంప్రదాయానుసారంగా దీపావళి పండుగను పెద్దలు, పిల్లలనే తేడా లేకుండా దీపాలను వెలిగించి, టపాసులు కాలుస్తూ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకుంటాము. అయితే నేడు మనం జరుపుకునే రకరకాల పండగలు వ్యాపార ధోరణితో ప్రక్కదోవ పడుతూ, మన హిందూ సాంప్రదాయాలు, ఆచారవ్యవహారాలు నేటి తరం పిల్లలకు తెలియటంలేదు. గతంలో ఇళ్ళలో ఉండే పెద్దలు పిల్లలను చేరదీసి, కథల రూపంలో మన ఈ భారతీయ సాంప్రదాయపు విలువలను బోధించేవారు. ఈ తరం పిల్లలకు నేటి సాంకేతికతతో నిజానికి ఇంతకు ముందుకన్నా విషయపరిజ్ఞానం, తెలుసుకోవాలనే తపన, ఉత్సుకత ఎక్కువగానే ఉన్నా. పెద్దలకు మాత్రం ఈ విషయాలను బోధించే ఓపిక, సహనం అంతకు మించి సమయం చిక్కడంలేదన్న విషయం మనం చూస్తూనే ఉన్నాం.

ఈ కారణంగానే, ఈ 'దీపావళి' పర్వదినం కూడా కేవలం టపాసులు కాల్చడానికే పరిమితం కాకూడదన్న ఉద్దేశ్యంతో, ఈ 'దీపావళి' ఏ కారణంగా జరుపుకుంటారు, ఈ పండుగ వెనుక అసలు ఉద్దేశ్యం ఏమిటి? ఏ దేవతను సంతృప్తి పరచడానికి ఈ పండగ జరుపుకుంటారు? మనం ఏ విధంగా సేవిస్తే ఆ దేవత ప్రసన్నురాలవుతుంది? ఆ దేవతను ప్రసన్నురాలను చేసుకోవడానికి ఆచరించదగిన విధివిధానాలేమిటి? ఇలా.. పూర్తి వివరాలను ఈ పుస్తకంద్వారా అందిస్తున్నాను. ఈ కారణంగా.. నేను గతంలో మీ అందరికీ అందుబాటులోకి తెచ్చిన 'సిద్ధి వినాయక వ్రత కల్పము', ఈ 'శ్రీ దుర్గా శరన్నవరాత్ర పూజా కల్పము' అనే పుస్తకాలకు కొనసాగింపుగా ఈ 'దీపావళి-శ్రీ లక్ష్మీ సాధనా రహస్యము' ను కూడా 'నమస్కరోమి' పాఠకులకు అందుబాటులోకి తీసుకువస్తున్నాను.

ఈ విధంగా పాఠకులందరికీ 'దీపావళి-శ్రీ లక్ష్మీ సాధనా రహస్యము' ను అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించి మా మాతా పితరులయిన బ్రహ్మశ్రీ నేతి సూర్యనారాయణమూర్తి గారు, శ్రీమతి నేతి సీతా రామలక్ష్మి గార్ల ఆశీర్వాదముతో, నిర్విఘ్నముగా ఈ పుస్తక ముద్రణ బాధ్యతను పూర్తిచేశాను. నా సంకల్పానికి శ్రీమతి నయనతార కస్తూరి, హైద్రాబాద్, శ్రీమతి పులిజాల ఇందిరా దేవి, బెంగళూరు వారి అమూల్యమైన సహకారంతోడై ఇలా వివరణ తో కూడిన ప్రత్యేక అనుబంధంగా...మరింత విపులంగా రావడానికి దోహదపడింది. వీరికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇలాగే భవిష్యత్తులో కూడా మంచి విషయ మాలికలను 'నమస్కరోమి' తరపున మీఅందరికీ అందుబాటులోకి తీసుకురావాలని నా సంకల్పం.

దీపావళి శుభాకాంక్షలతో... – మీ ... నేతి వేంకట రమణ నాగేశ్వర శర్మ, విజయవాడ,
వాట్సాప్ – 6303222312

## గణపతి పూజ

ముందుగా విభూతి, బొట్టు పెట్టుకుని, పూజకు కావలసిన పసుపు, కుంకుమ, గంధం, అక్షతలు, పత్తితో చేసిన యజ్ఞోపవీతం, పత్తితో చేసిన వస్త్రములు, కొబ్బరికాయలు, తమలపాకులు, వక్కలు, అరటిపళ్ళు, నువ్వులనూనె, వివిధ రకాల పుష్పములు, వివధ రకాల పత్రి (ఆకులు), అగరువత్తులు, సాంబ్రాణి, కర్పూరం, గంట, హారతి, నైవేద్యానికి ఏర్పాటు చేసిన ఉండ్రాళ్ళు మొదలయిన పూజా సామాగ్రి అన్నీ అందుబాటులో ఉంచుకుని పూజకు సిద్ధము కావాలి.

తరువాత 'ఓం గం గణపతయే నమః' అని మనసులో అనుకుంటూ, దీపారాధన కుందులను తమలపాకులమీద ఉంచి, దీపారాధన కోసం దీపపు కుందులలో నువ్వుల నూనెను వేసి, అందులో పత్తితో చేసిన రెండు వత్తులు వేసి, వెలిగించి మూడు వైపులా కుంకుమతో అలంకరించి, ఆ దీపమునకు నమస్కరించాలి.

( తర్వాత, ఈ క్రింది శ్లోకము చదువుతూ గణపతిని స్మరించుకోవాలి.)

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే॥

ఓం శ్రీ మహాగణాధిపతయేనమః (అని చెపుతూ గణపతికి నమస్కారము చేయవలెను.)

(ఈ క్రింది మంత్రమును చెపుతూ దీపమును వెలిగించవలెను)

శ్లో॥ భోదీప దేవి రూపస్త్వం కర్మసాక్షిహ్యవిఘ్నకృత్
యావత్ పూజాం కరిష్యామి తావత్వం సుస్థిరో భవ॥

### ఘంటానాదం

(పూజ చేయు స్థలమునకు దేవతలను లాంఛనంగా ఆహ్వానించుటకోసం
ఈ క్రింది శ్లోకమును చదువుతూ ఘంటను మ్రోగించాలి.)

శ్లో॥ ఆగమార్థంతు దేవానాం గమనార్థం తు రక్షసామ్ ।
కుర్యాద్ఘంటారవం తత్ర దేవతాహ్వానలాంఛనమ్ ॥

### శరీరశుద్ధి

శ్లో ॥ అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాం గతోపివా ।
యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః ॥

### ఆచమనమ్

(ఈ క్రింద చెప్పబడిన కేశవనామాలలో స్వాహా అని చెప్పబడిన మొదటి మూడు నామాలకు ఉద్ధరిణెతో నీటిని ఎడమ చేతితో తీసుకుని కుడి చేతిలోకి తీసుకుని నోట్లోకి తీసుకోవాలి. నాల్గవసారి చేతిలోకి నీరు తీసుకుని చేతులు కడుగుకొని నీరు పళ్ళెమునందు వదిలి మిగతా నామాలను నమస్కరిస్తూ ఉచ్చరించాలి.)

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా, ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః, ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః, ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః, ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః, ఓం అధోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః, ఓం అచ్యుతాయ నమః, ఓం జనార్ధనాయ నమః, ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః, ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

## భూతోచ్చాటన

శ్లో॥ ఉత్తిష్టంతు! భూత పిశాచాః ! యేతే భూమి భారకాః !
యేతేషామవిరోధేన! బ్రహ్మకర్మ సమారభే!
(అని పై శ్లోకము చదువుకున్న తర్వాత తాను కూర్చున్న ప్రదేశమందు, అక్షతలను ఎడమ పక్కకు వదిలివేయాలి)

## ప్రాణాయామం

ఓమ్ భూః ఓమ్ భువః ఓగ్ం సువః ఓమ్ మహః ఓమ్ జనః ఓమ్ తపః ఓగ్ం సత్యం
ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
ఓమాపోజ్యోతీ రసోమ ృతం బ్రహ్మభూర్భువస్సువరోం ॥

## ధ్యానమ్

అయం ముహూర్తస్సుముహూర్తోస్తు
శ్లో॥ తదేవలగ్నం, సుదినం తదేవ, తారాబలం చంద్రబలం తదేవ।
విద్యాబలం, దైవబలం తదేవ, లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి ॥
శ్లో॥ లాభస్తేషాం జయస్తేషాం, కుతస్తేషాం పరాభవః ।
యేషామిందీవర శ్యామోహృదయస్థోజనార్ధనః॥
శ్లో॥ ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహం॥
శ్లో॥ సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః ।
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః ।
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః ।
వక్రతుండ శ్శూర్పకర్ణో, హేరంబః స్కంధ పూర్వజః ॥

షోడశైతాని నామాని యః పఠేచ్ఛృణు యాదపి, విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమేతథా! సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్యనజాయతే! అభీప్సితార్థ సిద్ధ్యర్థం, పూజితోయస్సురైరపి, సర్వవిఘ్నచ్ఛిదే తస్మై గణాధిపతయే నమః॥

## సంకల్పం

ఓం .... శుభే శోభన ముహూర్తే అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోః, దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, కృష్ణా గోదావర్యోర్మధ్యదేశే, శోభన గృహే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన, స్వస్తిశ్రీ.......... నామ సంవత్సరే, ........అయనే (ఉత్తరాయణే, దక్షిణాయనే ) ..............ఋతే, ..............మాసే, ............ పక్షే (శుక్ల పక్షే, క ృష్ణ పక్షే ) ...............తిథౌ, వాసరే (వారము పేరు), శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం , శుభ తిథౌ, శ్రీమాన్ ............ గోత్రః ............నామధేయః , శ్రీమతః .....................గోత్రస్య,

.............నామధేయస్య, (వివాహం జరిగినట్లయితే ) ధర్మపత్నీ సమేతస్య, సహకుటుంబానాం, క్షేమ, స్థైర్య, ధైర్య, వీర్య, విజయ, అభయ, ఆయురారోగ్యఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థకామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ యోగ్యతాఫలసిద్ధ్యర్థం, ఇష్ట కామ్యార్థసిద్ధ్యర్థం, మనోవాంఛా ఫలసిద్ధ్యర్థం, సమస్త దురితోపశాంత్యర్థం, సమస్త మంగళావాప్త్యర్థం, వర్షే వర్షే ప్రయుక్త దుర్గా కల్పోక్త ప్రకారేణ శ్రీ మహాకాళీ శ్రీ మహాలక్ష్మీ శ్రీ మహా సరస్వతీ స్వరూపిణీ శ్రీ దుర్గాంబికా దేవతా ప్రీత్యర్థం, యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాంకరిష్యే (ఉద్ధరిణెతో నీళ్ళు, కొంచం అక్షతలు తీసుకుని పళ్ళెములో వదిలి పెట్టాలి)

ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే॥

## కలశారాధన

(తదంగ కలశారాధనం కరిష్యే అంటూ నీటిని వదిలిపెట్టవలెను)

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠేరుద్రస్సమాశ్రితః।
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా స్మృతాః।
కుక్షౌ తు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా।
ఋగ్వేదోథ యజుర్వేదోసామవేదో హ్యథర్వణః।
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబుసమాశ్రితాః॥
శ్లో॥ గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ।
నర్మదే సిధుకావేరీ జలేస్మిన్ సన్నిధింకురు॥
ఆయాంతు దేవపూజార్థం దురుతక్షయకారకాః॥

కలసోదకేన పూజా ద్రవ్యాణి సంప్రేక్ష్య। దేవం సంప్రోక్ష్య। ఆత్మానంచ సంప్రోక్ష్య॥
(అంటూ కలశానికి మూడు వైపులా గంధం, కుంకుమ బొట్లు పెట్టి, కలశంలో ఒక పువ్వును వేసి, ఆ పూవుతో కలశోదకములోని నీటిని పూజాద్రవ్యములమీద, దైవము మీదా, తమ మీదా, కొద్దిగా చల్లాలి. తరువాత పసుపుతో చేసిన గణపతిని పూజించాలి)

## పసుపు గణపతి పూజ

శ్లో॥ ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం।
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్ తం విఘ్ననాయకం॥
శ్లో॥ వక్రతుండ! మహాకాయ! కోటిసూర్య సమప్రభ!
నిర్విఘ్నం కురుమే దేవ! సర్వ కార్యేషు సర్వదా!!

(పసుపు వినాయకుడిని విఘ్నేశ్వర స్వరూపంగా భావిస్తూ ఆయన పాదముల చెంత పువ్వులూ, అక్షతలూ వెయ్యాలి. ఏ విధమైన విఘ్నములు దరిచేరక కాపాడుమని ప్రార్థిస్తూ నమస్కరించి, 'శ్రీ మహాగణపతి ప్రసాదం శిరసాగృహ్ణామి' అనుకుంటూ, పసుపు వినాయకుని పాదముల చెంత ఉన్న అక్షతలలో నుంచి కొన్ని అక్షతలు తీసుకుని శిరస్సు మీద వేసుకుని, ఆయన ఆశీర్వాదం పొందినట్లుగా భావించాలి)

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి। శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి ఆవాహనం సమర్పయామి। శ్రీ మహాగణాధిపతయే నమః ఆసనం సమర్పయామి। శ్రీ మహాగణాధిపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి। శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి। శ్రీ మహాగణాధిపతయే నమః ఔపచారిక స్నానం సమర్పయామి। స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి। వస్త్రార్థం అక్షతాన్ సమర్పయామి। యజ్ఞోపవీతార్థం అక్షతాన్ సమర్పయామి। గంధాం ధారయామి। గంధస్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి। పుష్పై పూజయామిః॥

(ఈ క్రింది నామాలు చెప్తూ భక్తితో పూలతో పశుపు గణపతిని పూజించాలి)

ఓం సుముఖాయ నమః। ఏకదంతాయ నమః। కపిలాయ నమః। గజకర్ణికాయనమః।
లంబోదరాయ నమః। వికటాయ నమః। విఘ్నరాజాయ నమః। గణాధిపాయ నమః।
ధూమకేతవే నమః। గణాధ్యక్షాయ నమః। ఫాలచంద్రాయ నమః। గజాననాయ నమః।
వక్రతుండాయ నమః। శూర్పకర్ణాయ నమః। హేరంభాయ నమః।
స్కంద పూర్వజాయ నమః। శ్రీ మహాగణాధిపతయే నమః।
నానావిధ పరిమళ పుష్పాణి పూజయామి (సమర్పయామి)

## గుడోపహార నైవేద్యం (బెల్లం ముక్క)

ఓం భూర్భువత్సువహ తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్యధీమహీ
ధియోయోనః ప్రచోదయాత్॥ (అంటూ నీటిని బెల్లం ముక్కపై చల్లాలి)
సత్యంత్వర్తేన పరిషించామి ।
(అంటూ బెల్లంముక్కకు ఎడమ చేతివైపుగా నీటిని చుట్టూ తిప్పుతూ వదిలిపెట్టాలి)
అమృతమస్తు అమృతోపస్తరణమసి (నీటిని బెల్లంముక్కపై మళ్ళీ చల్లాలి)
శ్రీ మహా గణాధిపతయే నమః అవసరార్థం గుడోపహార (బెల్లం ముక్క) నైవేద్యం సమర్పయామి)
ఓం.. ప్రాణాయ స్వాహా । ఓం అపానాయ స్వాహా । ఓం వ్యానాయ స్వాహా ।
ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా । ఓం బ్రహ్మణే స్వాహా ॥
(అంటూ అ బెల్లం ముక్కను గణపతికి స్వయంగా నివేదనచేస్తున్నట్లుగా భావించాలి)
మధ్యేమధ్యే పానీయం సమర్పయామి (నీటిని వదిలిపెట్టాలి)
అమృతాపిధానమసి ఉత్తరాపోసనం సమర్పయామి । (నీటిని వదిలిపెట్టాలి)
హస్తౌ ప్రక్షాళయామి । (నీటిని వదిలిపెట్టాలి)
పాదౌ ప్రక్షాళయామి (నీటిని వదిలి పెట్టాలి)
శుద్ధ ఆచమనీయం సమర్పయామి (నీటిని వదిలిపెట్టాలి)
శ్రీ మహా గణాధిపతయే నమః తాంబూలం సమర్పయామి ।
(అంటూ రెండు తమలపాకులలో, రెండు వక్కలు, రెండు రూపాయి బిళ్ళలు, రెండు అరటిపళ్ళు ముచికలు గిల్లి ఆ తాంబూలాన్ని విఘ్నేశ్వరునికి సమర్పించాలి)
తాంబూలానంతరం కర్పూర నీరాజనం సమర్పయామి॥
(అంటూ కర్పూరం వెలిగించి గణపతికి అద్ది, అనంతరం మన కళ్ళకు అద్దుకోవాలి)
నీరాజనానంతరం శుద్ధ ఆచమనం సమర్పయామి (నీటిని వదిలిపెట్టాలి)
వక్రతుండ మహాకాయ, కోటి సూర్య సమప్రభా ।
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥
మహా గణపతయే నమః మంత్ర పుష్పం సమర్పయామి ।
(అంటూ అక్షతలు వదిలిపెట్టవలెను)
మహా గణపతయే నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి॥
సర్వోపచార పూజాః సమర్పయామి ।
యస్యస్మృత్యాచ నామోక్త్యా తపఃపూజా క్రియాదిషు, న్యూనం సంపూర్ణతాం యాతి, సద్యోవందే గణాధిప । మంత్రహీనం, క్రియాహీనం భక్తిహీనం గణాధిప, యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ।

అనయా షోడశోపచారపూజయా భగవాన్ సర్వదేవాత్మకః శ్రీమహా గణాధిపతి
సుప్రీతో సుప్రసన్నో భవతు (అని అక్షతలూ, పువ్వులూ, నీళ్ళతో సహా వదిలిపెట్టాలి)
శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ॥
(అని పసుపు గణపతి వద్ద ఉన్న అక్షతలను, పుష్పాలను శిరస్సుపై ధరించవలెను)
(ఇదే విధంగా ప్రతి వ్రతమునకూ ముందుగా వినాయకునికి పూజ జరిపించాలి)

## శ్రీ లక్ష్మీ పూజా విధానము

మరలా ఆచమనం చేయాలి. ఈ క్రింద చెప్పబడిన కేశవనామాలలో స్వాహా అని చెప్పబడిన మొదటి మూడు నామాలకు ఉద్ధరిణెతో నీటిని ఎడమ చేతితో తీసుకుని కుడి చేతిలోకి పోసుకుని త్రాగవలెను, నాల్గవసారి చేతిలోకి నీరు తీసుకుని పళ్ళెమునందు వదిలి మిగతా నామాలను నమస్కరిస్తూ ఉచ్చరించాలి.

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా,
ఓం గోవిందాయ నమః, ఓం విష్ణవే నమః, ఓం మధుసూదనాయ నమః, ఓం త్రివిక్రమాయ నమః,
ఓం వామనాయ నమః, ఓం శ్రీధరాయ నమః, ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః,
ఓం దామోదరాయ నమః, ఓం సంకర్షణాయ నమః, ఓం వాసుదేవాయ నమః,
ఓం ప్రద్యుమ్నాయ నమః, ఓం అనిరుద్ధాయ నమః, ఓం పురుషోత్తమాయ నమః,
ఓం అథోక్షజాయ నమః, ఓం నారసింహాయ నమః , ఓం అచ్యుతాయ నమః,
ఓం జనార్ధనాయ నమః, ఓం ఉపేంద్రాయ నమః, ఓం హరయే నమః, ఓం శ్రీకృష్ణాయ నమః,
ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః.

### ధ్యానమ్

పద్మాసనే పద్మకరే సర్వలోక పూజితే । నారాయణ ప్రియేదేవి సుప్రీతా భవసర్వదా ॥
సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే । శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోస్తుతే ॥
లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం ।
దాసీభూత సమస్త దేవవనితాంలోకైక దీపాంకురాం ॥
శ్రీమన్మంద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం ।
త్వాంత్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్ ॥

## ప్రాణప్రతిష్ఠా

అనునీతే పునరస్మా సుచక్షుః పునః ప్రాణ మిహనోధేహి భోగం
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంత మనుమతే మృడయానస్వస్తి
అమృతమాపః ప్రాణానేన యధాస్థాన ముపహ్వయతే
రక్తాంబోధిస్థపోతోల్లసదరుణ సరోజాధిరూఢాకరాబ్జైః
పాశంకోదండ మిక్షూద్భవ మళిగుణమప్యంకుశం పంచబాణాన్
బిభ్రాణాసృక్కపాలం త్రిణయనవిలసత్ పీనవక్షోరుహాఢ్యా
దేవీబాలార్కవర్ణాభవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః ఆవాహితా భవ స్థాపితా భవ సుప్రీతా భవ సుప్రసన్నా వరదాభవ.
( అమ్మవారి రూపాన్ని స్మరిస్తూ నమస్కరించుకోవాలి )

## ఆవాహనమ్

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజాం । చంద్రాంహిరణ్మయీం లక్ష్మీం జాతవేదోమమావహ ॥
నమస్తేస్తు మహాదేవి వరదే విశ్వరక్షిణి । సాన్నిధ్యం కురుమేదేవి జగన్మాతః కృపాపరే ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః ధ్యాయామి ఆవాహయామి

## ఆసనమ్

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ ముపగామినీం ।
యస్యాం హిరణ్యం విదేయం గామశ్వం పురుషానహమ్ ।ఉః।
అనేక రత్న సంయుక్తం సువర్ణేన విరాజితం । మనశ్చిత్రం మనోహారి సింహాసనమిదం తవ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః నవరత్న ఖచిత సువర్ణ సింహాసనం సమర్పయామి

## పాద్యమ్

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీం । శ్రియం దేవీ ముపహ్వయే శ్రీర్మాదేవీజుషతామ్ ॥
అనవద్యగుణీదేవి వరదే విశ్వమాతృకే । మనశ్శుద్ధం మయాదత్తం గాంగమంబుపదోస్తవ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః పాదయోః పాద్యం సమర్పయామి

## అర్ఘ్యమ్

కాంసోస్మితాం హిరణ్య ప్రాకారామార్ద్రాం జ్వలంతీంతృప్తాం తర్పయంతీం ।
పద్మేస్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయే శ్రియం ॥
సర్వతీర్థమయం హృద్యం బహుపుష్పసువాసితం । ఇదమర్ఘ్యం మయాదత్తం గృహాణవరదాయిని ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి

## ఆచమనీయమ్

చంద్రాంప్రభాసాం యశసాజ్వలతీం శ్రియంలోకే దేవజుష్టాముదారాం ।
తాంపద్మినీమీం శరణమహం ప్రపద్యే2లక్ష్మీర్మేనశ్యతాం త్వాంవృణే ॥
పూర్ణచంద్ర సమానాభే కోటిసూర్యసమప్రభే । గృహాణాచమనం దేవి నిర్మలం రుచిపూరకమ్ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః ముఖే ఆచమనీయం సమర్పయామి

## మధుపర్కమ్

(పెరుగు, తేనె, నేయి కలిపిన పదార్థాన్ని మధుపర్కము అంటారు)
మధ్వాజ్యదధిసంయుక్తం శర్కరాజలసంయుతం । మధుపర్కం గృహాణత్వం దుర్గాదేవి నమోస్తుతే ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః మధుపర్కం సమర్పయామి

## స్నానమ్

ఆదిత్యవర్ణే తపసోధిజాతో వనస్పతిస్తవ వృక్షోథబిల్వః ।
తస్య ఫలాని తపసానుదత్తు మాయాంతరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః ॥
ఓం ఆపోహిష్ఠామయోభువః తాన ఊర్జేదధాతన । మహేరణాయ చక్షసే యోవశ్శివతమోరసః ।
తస్య భాజయతేహనః ఉశతీరివమాతరః ।
తస్మాఅరంగమామవో యస్యక్షయాయ జిన్వథ ఆపోజనయధాచనః ॥
నమస్తేస్తు జగన్మాతః వరదే విశ్వమాత ృకే । ఇదం శుద్ధోదకస్నానం స్వీకురుష్వదయామతే ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః శుద్ధోదక స్నానం నమర్పయామి

## పంచామృత స్నానం

### క్షీరం (పాలు )

ఆప్యాయస్వమేతు తే విశ్వతస్సోమవృష్ణియం భవావాజస్య సంగథే ॥

(క్షీరేణ స్నపయామి)

### దధి (పెరుగు)

దధిక్రావణ్ణో అకారిషం జిష్ణో రశ్వస్యవాజినః సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషితారిషత్ ॥

(దధ్నా స్నపయామి)

### ఆజ్యం (నెయ్యి)

శుక్రమసిజ్యోతిరసి తేజో2సి దేవోస్సవితోత్పు నాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యస్యరశ్మిభిః

(ఆజ్యేన స్నపయామి)

### మధు (తేనె)

మధువాతా ఋతాయతే మధుక్షరన్తి సింధవః మాధ్వీర్నస్సంత్వోషధీః మధునక్తముతోషసి

మధుమాగ్ం అస్తు సూర్యః మాధ్వీర్గావో భవంతునః

(మధునా స్నపయామి)

## శర్కర (చక్కెర)

తాశ్శర్కరా అభవస్త చ్చర్కరాగ్ం శర్కరత్వం ! వజ్రో వైశర్కరాః పశురగ్నిచ్చరరాభి రగ్నిం పరిమినోతి ॥

(శర్కరయా స్నపయామి)

## నారికేళ ఫలోదక స్నానమ్

యాః ఫలినీర్యా అఫలాయాశ్చ పుష్పిణీః. బృహస్పతి ప్రసూతాస్తానో ముంచం త్వగ్ంహసః

(నారికేళ ఫలోదకేన స్నపయామి)

## శుద్ధోదక స్నానమ్

ఓం ఆపోహిషామయోభువస్తాన ఊర్జే దధాతన, మహేరణాయ చక్షసే యోవశ్శివతమోరసః

తస్యభాజయతే హనః ఉశతీరిమమాతరః,

తస్మా అరంగమామవో యస్యక్షయాయ జిన్వథ ఆపోజన యధాచనః ॥

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః పంచామృత స్నానం, శుద్ధోదక స్నానం సమర్పయామి

## వస్త్రమ్

ఉపైతుమాందేవసఖః కీర్తిశ్చమణినాసహా । ప్రాదుర్భూతోస్మిరాష్ట్రేస్మిన్ కీర్తిమృద్ధిందదాతుమే ॥

అభివస్త్రాసువసనాన్యర్షాభిధేనూ సుదుఘాః పూయమానాః ।

అభిచంద్రాభర్తవేనో హిరణ్యాభ్యశ్వాన్ రధినోదేవసోమ ॥

అంబరంచాపి కౌసుంభం స్వర్ణ రేఖాంచితం శుభం ।

వస్త్రమేతన్మయాదత్తం కృపయా పరిగృహ్యతామ్ ॥

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః వస్త్రయుగ్మం సమర్పయామి

## యజ్ఞోపవీతమ్

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీర్నాశయామ్యహం

అభూతిమ సమృద్ధిం చ సర్వాం నిర్ణుదమేగృహాత్ ॥

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్ ।

ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచశుభ్రం యజ్ఞోపవీతంబలమస్తు తేజః ॥

నమస్తుభ్యం జగద్ధాత్రి చంద్రకోటి మనోహరే । ఉపవీతమిదం దేవి గృహాణ త్వం ప్రసీదమే ॥

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః యజ్ఞోపవీతమ్ సమర్పయామి

## ఆభరణమ్

నానావిధాని రత్నాని మాంగళ్యాభరణానిచ । సౌవర్ణాని చ దీయంతే గృహాణ పరదేవతే ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః సర్వాభరణాని సమర్పయామి ( ఆభరణార్థం అక్షతాన్ సమర్పయామి)

## గంధమ్

గంధద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం ।

ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥
ఇష్టగంధప్రదం దేవి అష్టగంధాధి వాసితం । అంగరాగం మహాదేవి గృహాణ సుమనోహరమ్ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః దివ్యశ్రీ గంధం సమర్పయామి

## పసుపు

అహిరివభోగైః పర్యేతి బాహుం జ్యాయాహేతిం పరిబాధమానః ।

హస్తఘ్నో విశ్వావయునాని విద్వాన్ పుమాన్ పుమాగ్ంసం పరిపాతు విశ్వతః ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః హరిద్రాచూర్ణం సమర్పయామి.

## కుంకుమ

యాగ్ం కుర్యాసినీవాలీ యా రాకా యా సరస్వతీ । ఇంద్రాణీ మహ్య ఉత యేవరుణానీం స్వస్తయే ॥

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః కుంకుమం సమర్పయామి సమర్పయామి

## పుష్పాలతో పూజ

మనసఃకామమాకూతింవాచస్సత్యమశీమహి। పశూనాగ్ం రూపమన్నస్య మయి శ్రీః శ్రయతాంయశః॥

నానావిధైశ్చ కుసుమైః బహువర్ణైసుగంధిభిః । పూజయామ్యహమంబత్వాం ప్రసీద పరమేశ్వరి ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః నానావిధ పరిమళ పత్రపుష్పాణి సమర్పయామి

## అంగ పూజ

చంచలాయై నమః పాదౌ పూజయామి

చపలాయైఅ నమః జానునీ పూజయామి

పీతాంబర ధరాయై నమః ఊరూ పూజయామి

కమలవాసిన్యై నమః కటిం పూజయామి

పద్మాలయాయై నమః నాభిం పూజయామి

మదనమాత్రే నమః స్తనౌ పుజయామి

లలితాయై నమః భుజద్వయం పూజయామి

కంబుకంఠ్యై నమః కంఠం పూజయామి

సుముఖాయై నమః ముఖం పూజయామి

శ్రియై నమః ఓష్ఠౌ పుఅజయామి

సునాసికాయై నమః నాసికం పూజయామి

సునేత్రాయై నమః ణెత్రే పూజయామి

రమాయై నమః కర్ణౌ పూజయామి

కమలాలయాయై నమః శిర్ణ పూజయామి

ఓం శ్రీలక్ష్మీదేవ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః సర్వాణ్యంగాని సమర్పయామి

## శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామావళి

ఓం ప్రకృత్యై నమః
ఓం వికఅత్యై నమః
ఓం విద్యాయై నమః
ఓం సర్వభూతహితప్రదాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం విభూత్యై నమః
ఓం సురభ్యై నమః
ఓం పరమాత్మికాయై నమః
ఓం వాచే నమః
ఓం పద్మాలయాయై నమః(10)
ఓం పద్మాయై నమః
ఓం శుచ్యై నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం హిరణ్మయ్యై నమః
ఓం లక్ష్మ్యై నమః
ఓం నిత్యపుష్టాయై నమః
ఓం విభావర్యై నమః (20)
ఓం అదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః
ఓం కామాక్ష్యై నమః
ఓం క్రోధసంభవాయై నమః
ఓం అనుగ్రహపరాయై నమః(30)
ఓం బుద్ధయే నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓం అమఅతాయై నమః
ఓం దీప్తాయై నమః
ఓం లోకశోక వినాశిన్యై నమః
ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోకమాత్రే నమః (40)
ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మహస్తాయై నమః

ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమాలాధరాయై నమః
ఓం దేవ్యై నమః(50)
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మగంథిన్యై నమః
ఓం పుణ్యగంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః
ఓం ప్రసాదాభిముఖ్యై నమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః (60)
ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతులాయై నమః
ఓం ఆహ్లాదజనన్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః (70)
ఓం తుష్ట్యై నమః

ఓం దారిద్ర్య నాశిన్యై నమః
ఓం ప్రీతిపుష్కరిణ్యై నమః
ఓం శాంతాయై నమః
ఓం శుక్లమాల్యాంబరాయై నమః
ఓం శ్రియై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యై నమః (80)
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం ధనధాన్య కర్యై నమః
ఓం సిద్ధయే నమః
ఓం స్త్రైణ సౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం న అపవేశ్మ గతానందాయై నమః
ఓం వరలక్ష్మ్యై నమః (90)
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్ర తనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం విష్ణు వక్షస్థల స్థితాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యై నమః (100)

ఓం నారాయణ సమాశ్రితాయై నమః
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమః
ఓం సర్వోపద్రవ వారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మ విష్ణు శివాత్మికాయై నమః
ఓం త్రికాల్జ్ఞాన సంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః (108)

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః నానావిధ పరిమళ పత్ర పుష్పాణి సమర్పయామి,

## ధూపమ్

కర్దమేన ప్రజా భూతా మయి సంభవ కర్దమ । శ్రియం దాపయమేకులే మాతరం పద్మమాలినీమ్ ॥
ఓం ధూరసి ధూర్వ ధూర్వంతం ధూర్వతంయో2స్మాన్।
ధూరసి తంధూర్వయం వయం ధూర్వామః॥
జగదంబే నమస్తేస్తు కరుణాపూరపూరితే। ధూపమేతన్మయాదత్తం గృహాణ వరదేంబికే ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః ధూపమాఘ్రాపయామి

## దీపమ్

ఆపస్సజంతు స్నిగ్ధాని చిక్లీత వసమే గృహే । నిచదేవీం మాతరం శ్రియం వాసయమేకులే ॥
కృపాపరే మహాదేవి జగద్రక్షణ తత్పరే । చంద్రరేఖాంకమకుటే దీపోయం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః దీపం దర్శయామి
ధూప, దీపానంతరమ్ శుద్ధాచమనీయం సమర్పయామి

## నైవేద్యమ్

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగళాం పద్మమాలినీం ।
చంద్రాంహిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥
భక్తేష్టదాన వరదే భక్తపాలన తత్పరే । సర్వదేవాత్మికే దేవి నైవేద్యం ప్రతిగృహ్యతామ్ ॥
(తరువాత గాయత్రీ మంత్రమును చదువుతూ ప్రోక్షణ చెయ్యవలెను. )
ఓం భూర్భవస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥
సత్యం త్వర్తేన పరిషించామి (పగటి పూట) ఋతంత్వాసత్యేన పరిషించామి (రాత్రి పూట)
(అంటూ నైవేద్య పదార్థాలకు కుడివైపుగా నీళ్ళు వదులుతూ తిప్పాలి)
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః మహా నైవేద్యం సమర్పయామి..
అమృతమస్తు, అమృతోపస్తరణమసి
(నేవేద్య పదార్థములపై పుష్పముతో నీటిని కొద్దిగా చల్లాలి)
(నైవేద్య పదార్థాలను భక్తితో స్వయంగా నివేదిస్తున్నట్లుగా భావిస్తూ...)
ఓం ప్రాణాయ స్వాహా । ఓం అపానాయ స్వాహా । ఓం వ్యానాయ స్వాహా ॥
ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా ।
(ఈ విధంగా ప్రాణాహుతులు సమర్పించవలెను)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ।ఉత్తరాపోశనం సమర్పయామి,
హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి,
శుద్ధాచమనీయం సమర్పయామి ।

## తాంబూలమ్

ఆర్ద్రాం యఃకరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీం ।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥
తాంబూల పూరితముఖి సర్వవిద్యా స్వరూపిణి । సర్వమంత్రాత్మికేదేవి తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః  తాంబూలం సమర్పయామి

## నీరాజనమ్

తాం మ ఆవహజాతవేదో లక్ష్మీ ముపగామినీం ।
యస్యాం హిరణ్యం ప్రభూతంగావోదాస్యోశ్వాన్ విందేయం పురుషానహమ్ ॥
హిరణ్యపాత్రం మధోః పూర్ణందదాతి మధవ్యోసానీతి ।
ఏకధాబ్రహ్మణ ఉపహరతే ఏకధైవయజమానః ఆయుస్తేజోదధాతి ॥
సామ్రాజ్యం భోజ్యం స్వారాజ్యం వైరాజ్యం । పారమేష్టిగ్ రాజ్యం మహారాజమాధిపత్యమ్ ॥
కర్పూరకాంతి విలసన్ముఖవర్ణ విరాజితే । నీరాజనం మయాదత్తం కృపయా ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః  ఆనంద కర్పూర నీరాజనం సమర్పయామి
నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి..

## మంత్రపుష్పము

జాతవేదసే సునవామ సోమమరాతీయతో నిదహాతి వేదః
సనః పర్షదతి దుర్గాణి విశ్వానావేవ సింధుం దురితాత్యగ్నిః
తామగ్నివర్ణాం తపసాజ్వలంతీం వైరోచనీం కర్మ ఫలేషు జుష్టాన్
దుర్గాం దేవీగ్ం శరణమహం ప్రపద్యే సుతరసి తరసే నమః
అగ్నే త్వం పారయా నవ్యో ఆస్మాన్ స్వస్తిభి రతి దుర్గాణి విశ్వా
పూశ్చ పృథ్వీ బహులాన ఉర్వీ భవాతోకాయ తనయాయ తంయోః
విశ్వాని నోరుర్గహా జాతవేద స్సింధుం ననావా దురితాతి పర్షి
అగ్నే ఆత్రివన్మనసా గృణానో స్మాకం బోధ్యవితా తనూనామ్
పృతనాజితగ్ం సహమాన ముగ్ర మగ్నిం హంవేమ పరమాత్సధస్థాన్
సనః పర్షదతి దుర్గాణి విశ్వాక్షామద్దేవో అతిదురితాత్యగ్నిః
ప్రత్నోషికమీడ్యో ఆధ్వరేషు సనాచ్చ హెూతా నవ్యశ్చ సత్సి

స్వాంచాగ్నే తనువం పిప్రయస్వాస్మభ్యంచ సౌభగ మాయజస్వ
గోభి ర్జుష్టమయుజో నిషిక్తం తవేంద్ర విష్ణో రనుసంచరేమ
నాకస్య పృష్ఠే మభిసంవసానో వైష్ణవీం లోక ఇహ మాదయంతామ్
కాత్యాయనాయవిద్మహే కన్య కుమారి ధీమహి తన్నో దుర్గిః ప్రచోదయాత్ ॥
సహస్ర పరమాదేవీ శతమూలా శతాఽంకురా ।
సర్వగ్ం హరతుమే పాపం దూర్వా దుస్వప్న నాశినీ॥ కాండాత్కాండాత్పరోహంతీ పరుష పరుషః
పరి। ఏవానో దూర్వేప్రతను సహస్రేణ విరోహసి। తస్యాస్తే దేవీష్టకే విధేమ హవిషావయం॥
అశ్వక్రాస్తే రథక్రాస్తే విష్ణుక్రాస్తే వసున్ధరా । శిరసాధారయిష్యామి రక్షస్వ మాం పదేపదే ॥
యోవేదాదౌ స్వరః ప్రోక్తో వేదాన్తేచ ప్రతిష్ఠితః । తస్యప్రక ృతి లీనస్య యఃపరః స మహేశ్వరః ॥

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః పాదారవిదయోః సువర్ణ దివ్య మంత్ర పుష్పం సమర్పయామి.

## సాష్టాంగనమస్కారమ్

ఉరసాశిరసాదృష్ట్యా మనసావచసా తథా । పద్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ఉచ్యతే ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః సాష్టాంగ నమస్కారం సమర్పయామి

## ఆత్మప్రదక్షిణ నమస్కారం

యానికానిచపాపాని జన్మాంతరకృతానిచ । తానికాని ప్రణశ్యంతు ప్రదక్షిణ పదే పదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః ।
త్రాహిమాం కృపయా దేవి శరణాగత వత్సలే ॥

శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారం సమర్పయామి.

## ప్రార్థన

సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధకే । శరణ్యే త్ర్యంబకేదేవి నారాయణి నమోస్తుతే ॥
లక్ష్మీం క్షీరసముద్ర రాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం ।
దాసీభూత సమస్త దేవవనితాంలోకైక దీపాంకురాం ॥
శ్రీమన్మన్ద కటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్ర గంగాధరాం ।
త్వాంత్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్ ॥
రసం రూపం చ గంధం చ శబ్దం స్పర్శంచ యోగినీ । సత్వం రజస్తమశ్చైవ రక్షే న్నారాయణీ సదా ॥
యద్యత్ ద్రవ్యమ పూర్వంచ పృథివ్యావతి దుర్లభం। దేవభూపార లోగ్యం చ తత్తత్ ద్రవ్యమిదంతవ ॥
శ్రీ మహాలక్ష్మీ దేవ్యై నమః ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి.
ఛత్రం ధారయామి, చామరం వీజయామి, గీతం శ్రావయామి, నృత్యం దర్శయామి.
ఆందోళికానారోహయామి, ఆశ్వానారోహయామి, గజానారోహయామి, సమస్త దేవోపచార
రాజోపచార భక్త్యుపచార శక్త్యుపచార పూజాః సమర్పయామి ॥

## అపరాధ క్షమాపణమ్

అపరాధ సహస్రాణి క్రియంతే అహర్నిశం మయా ।
పుత్రోయమితి మాం మత్వా క్షమస్వ పరమేశ్వరీ ॥
ఆవాహనం నజానామి నజానామి విసర్జనం । పూజా విధిం నజానామి క్షమస్వ పరమేశ్వరీ ॥
యస్యస్మృత్యాచ నామోక్త్యా తపఃపూజా క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి, సద్యోవందే మహేశ్వరి।
మంత్రహీనం, క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరి।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ।
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం పరాత్పరే ।
యత్పూజితం మయా దేవి పరిపూర్ణం తదస్తుతే ॥
అనయా మయాకృత పూజయా శ్రీ మహాలక్ష్మీ దేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు

## ఉద్వాసనం

ఓం యజ్ఞేన యజ్ఞమయజంత దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ।
తేహనాకం మహిమానస్సచంతే యత్ర పూర్వే సాధ్యాసంతి దేవాః॥
( శ్రీ మహాలక్ష్మీ దేవీం యథాస్థానం ఉద్వాసయామి శోభనార్థం పునరాగమనాయచ )

## తీర్థం

అకాలమృత్యుహరణం సర్వవ్యాధి నివారణం ।
సమస్త పాప క్షయకరం శ్రీ మహాకాళీ శ్రీ మహాలక్ష్మీ శ్రీ మహా సరస్వతీ స్వరూపిణీ
శ్రీ దుర్గాంబికా పాదోదకం పావనం శుభమ్ ॥
హరిః ఓం తత్సత్ ! సర్వం శ్రీ మహాలక్ష్మీ దేవతార్పణమస్తు !

# దీపావళి

శ్రీమతి నయనయతార కస్తూరి, హైద్రాబాద్

భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి మన పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. ఇదే జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాలికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు ఆశ్వయుజ బహుళ చతుర్థశి. దీన్ని నరక చతుర్థశిగా జరుపుకుంటారు.

దీపం జ్యోతి పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్ । దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే॥

దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తూ మట్టి ప్రమిదలతో దీపాలను వెలిగిస్తారు. ఈ దీపావళి శరదృతువులో అరుదెంచటం మరో విశేషం. మనోనిశ్చలతకు, సుఖశాంతులకు అనువైన కాలమిది. దీపాలపండుగ అయిన దీపావళినాడు మహాలక్ష్మీ పూజను జరుపుకోవడానికి ఓ ప్రత్యేకమైన కారణం ఉంది. పూర్వం దుర్వాస మహర్షి ఒకమారు దేవేంద్రుని ఆతిథ్యానికి సంతసించి, ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు. ఇంద్రుడు దానిని తిరస్కార భావముతో తన వద్దనున్న ఐరావతం అను ఏనుగు మెడలో వేస్తే, అది ఆ హారాన్ని కాలితో తొక్కివేస్తుంది. అది చూచిన దుర్వాసుడు ఆగ్రహము చెంది దేవేంద్రుని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యమును కోల్పోయి, సర్వసంపదలు పోగొట్టుకుని దిక్కుతోచక శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈ పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మీ స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు. దానికి తృప్తిచెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని, సర్వసంపదలను పొందాడని పురాణాలు చెబుతున్నాయి.

ఆ సమయంలో శ్రీమహావిష్ణువు చెంతనే ఉండే మహాలక్ష్మీదేవిని ఇంద్రుడు ఇలా ప్రశ్నించాడు. తల్లి నీవు కేవలం శ్రీహరి వద్దనే ఉండటం న్యాయమా? నీ భక్తులను కరుణించవా? అంటాడు. దీనికి ఆ మాత సమాధానమిస్తూ.. త్రిలోకాధిపతీ.. "నన్ను త్రికరణ శుద్ధిగా ఆరాధించే భక్తులకు వారి వారి అభీష్టాలకు అనుగుణంగా మహర్షులకు మోక్షలక్ష్మీ రూపంగా, విజయాన్ని కోరేవారికి విజయలక్ష్మీగా, విద్యార్థులు నన్ను ఆరాధిస్తే విద్యాలక్ష్మీగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మీగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మీదేవిగా ప్రసన్నురాలౌతానని" సమాధానమిచ్చింది. అందుచేత మహాలక్ష్మిని పూజించేవారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం.

## దీపావళి పండగ వేడుకలు ఎందుకు, ఎలా మొదలయ్యాయి...

పూర్వం భూదేవి పుత్రుడైన నరకాసురుడనే రక్కసుడు గర్వాంధకారాలతో దైవ మానవ గణాలనీ అందరినీ హింసిస్తూ ఉండేవాడు. ఎవరి వద్దా తనకు అపజయం లేదనీ, ఒక్క తన తల్లి చేతుల్లోనే తనకు మరణం ఉండగలదనే వరం పొంది, అహంకారంతో స్త్రీ లనందరినీ అవమాన పరుస్తూ, అపహరించడం మొదలుపెట్టాడు. బాధితులు శ్రీ మహావిష్ణువు తో మొరపెట్టుకోగా శ్రీ కృష్ణుని అవతారం లో భూదేవి అంశ కలిగిన సత్యభామతో నరకాసురుని అంతమొందించాడు. నరకాసురుడు తన మరణాన్ని ప్రజలంతా వేడుకగా జరుపుకోవాలని కోరడంతో ప్రజలు ఆనందంతో దీపాలు వెలిగించి,బాణసంచా కాల్చుకుని, దీపావళి పండుగ పేరుతో సంతోషం గా జరుపుకునే ఆచారం వచ్చిందని చెప్తారు.

కొంతమంది రావణాసురుని వధించిన తర్వాత శ్రీ రాముడు సీతా లక్ష్మణులతో అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంలో ప్రజలు ఆనందంగా దీపాలు వెలిగించి, దీపావళి వేడుకను ప్రారంభించారని చెప్తారు. మరికొంతమంది, పాండవులు తమ అజ్ఞాత వనవాసాలు ముగించుకుని తిరిగివచ్చిన సందర్భంలో మొదలు అయింది దీపావళి అని నమ్ముతారు.

ఇక మన తెలుగు వారు దీపావళి పండగను రెండు రోజులు జరుపుకునే వారు. మొదటి రోజు నరక చతుర్దశి పండగ. ఈ రోజు స్నానం చాలా పుణ్యప్రదమని హిందువుల విశ్వాసం. ఈ రోజు తెల్లవారుజామునే లేచి, నరకాసురుని బొమ్మని చేసి కాలుస్తారు. వంటికి నువ్వుల నూనె పట్టించుకుని, తలంటుకుని, వేడి నీళ్ళు, చన్నీళ్ళు కలిపిన నీళ్ళల్లో ఆముదపు చెట్టు కొమ్మతో కలయ తిప్పి, తలస్నానం చేస్తారు. కొన్ని ప్రాంతాలలో ఆడపడుచులు పుట్టింటికి వచ్చి, తండ్రికి, అన్నదమ్ములకు కుంకుమ బట్టు పెట్టి, నూనెతో తలంటి, హారతి పడతారు. తండ్రి, అన్నదమ్ములు ఆడపడుచులకి ఆశీస్సులు, కానుకలు ఇస్తారు. అందుకే సాధారణంగా ఈ పండుగకి కుటుంబ సభ్యులంతా కలుస్తారు. కొత్త దుస్తులు ధరించి నరకాసురుని వధ జరిగినందుకు ఆనందంగా టపాకాయలు కాల్చుకుని, మిఠాయిలు తింటారు.

కొన్ని ప్రాంతాల ప్రజలు దీపావళిని అయిదు రోజుల పండుగ గా చేసుకుంటారు. వీరికి ఆశ్వయుజ బహుళ త్రయోదశి నుండి దీపావళి వేడుకలు ప్రారంభమై, కార్తీక శుద్ధ విదియ నాడు జరుపుకునే 'భగినీహస్త భోజనం' తో ముగుస్తాయి. ఈ పర్వదినాల గురించి క్లుప్తంగా ఇప్పుడు తెలుసుకుందాం.

## ధన త్రయోదశి

ఆశ్వీయుజ బహుళ త్రయోదశి నాడు ధన త్రయోదశి పండుగను జరుపుకుంటారు. ఇల్లంతా శుభ్రం చేసుకుని, వాడని పాత వస్తువులను తీసివేస్తారు. ఈ రోజు వెండి బంగారు వస్తువులను కొనుక్కుని, పూజలో పెట్టుకుంటే ధనలక్ష్మి అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుందని హిందువులు నమ్ముతారు. ధనలక్ష్మీకుబేరులను వారి వారి విభవం కొలది భక్తిశ్రద్ధలతో అర్చించుకుని, ధన ధాన్యాలతో తుల తూగుతారు. వెండి బంగారాలే కాకుండా ఈ రోజు ఏ వస్తువు కొనుక్కున్నా అది చాలా మేలు చేస్తుందని, అది చాలాకాలం వరకు వాళ్లకు ఉపయోగకరం గా ఉంటుందని నమ్ముతారు. అమృతం కొరకై జరిగిన క్షీరసాగర మధనంలో వెలువడిన ధనలక్ష్మీ దేవి, ఈ రోజు తనను అర్చించిన వారిని అనుగ్రహిస్తుందని, ఏ నూతన వస్తువుని ఇంటికి తెచ్చుకున్నా అది అమృతభాండం అవుతుందని భక్తుల విశ్వాసం.

## ధన్వంతరి జయంతి

మరో విశేషమేమంటే ఆరోగ్యానికి, ఔషధాలకి అధిపతి అయిన ధన్వంతరి యొక్క జయంతి కూడా ఈ రోజే! ఆరోగ్యమే మహాభాగ్యం కదా? మరి ఆ మహాభాగ్యానికి అవసరమైన ఔషధకర్త ధన్వంతరి కూడా క్షీరసాగరమధనంలో వెలువడిన లక్ష్మీ దేవి, కామధేనువు, అమృతం...... లాంటి దివ్యశక్తులతో పాటు ఆవిర్భవించాడు. పురాణాల ప్రకారం 'ధన్వంతరి' ఒక చేతిలో అమృత భాండము, మరో చేతిలో ఆయుర్వేద గ్రంధంతో ప్రకటితమైయ్యాడు. అనారోగ్యాలు రాకుండా ఉండటానికి, వచ్చిన అనారోగ్యాల నుండి శీఘ్ర ఉపశమనం కలగడానికి ఈ రోజు ధన్వంతరిని కూడా పూజిస్తారు. కొన్ని పురాణాల్ల కథనం ప్రకారం ధన్వంతరి కూడా నారాయణుని అంశే అని, ధన్వంతరిని పూజిస్తే లక్ష్మీ దేవి సంతసించి, అనుగ్రహిస్తుందని తెలుస్తుంది. ఇప్పటికీ ఆయుర్వేద వైద్యులు రోగులను నయం చేయడానికి ప్రారంభించేటప్పుడు ధన్వంతరిని స్మరించుకుంటారని చెప్తారు. ఈ విధంగా ధన త్రయోదశి ఆరోగ్యాన్ని, మహాభాగ్యాన్ని కూడా కలిగిస్తుందని, భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.

## నరక చతుర్దశి

తదుపరి రోజున వచ్చే ఆశ్వయుజ బహుళ చతుర్దశి నరక చతుర్దశిగా ప్రసిద్ధి పొందింది. నరకాసురుడు అనే రాక్షసుడు చెలరేగి సాధు జనాలను పీడిస్తూ దేవ, మర్త్య లోకాలలో సంక్షోభాన్ని

కలిగిస్తుంటాడు. కృతయుగంలో హిరణ్యాక్షుని వధించిన వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. అతడు లోకకంటకుడైనా మహావిష్ణువు మాత్రం వీనిని వధించరాదని, తల్లియైన తన చేతిలోనే మరణించేలా వరం పొందుతుంది భూదేవి. మహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానునిగా అవతరించినప్పుడు భూదేవి సత్యభామగా జన్మిస్తుంది.

అప్పటికి నరకాసురుడు లోకకంటకుడై చేస్తున్న అధర్మకృత్యాలను అరికట్టడానికి సత్యభామా సమేతంగా తరలి వెళ్తాడు శ్రీకృష్ణుడు. వారి మధ్యజరిగిన భీకర సంగ్రామంలో భూదేవి అంశ అయిన సత్యభామ శరాఘాతాలకు మరణిస్తాడు నరకుడు. తన పుత్రుని పేరైనా కలకాలం నిలిచి ఉండేలా చేయమని సత్యభామ ప్రార్థించడంతో ఆ రోజు నరక చతుర్థశిగా పిలువబడుతుందని వరం ప్రసాదిస్తాడు శ్రీకృష్ణుడు. నరకుని చెరనుండి సాధుజనులు, పదహారువేలమంది రాజకన్యలు విడిపించబడ్డారు, ధర్మం సుప్రతిష్ఠమైంది.

నరకాసురుని పీడ విరగడైందన్న సంతోషంతో ఆ మరుసటి రోజు ప్రజలు సంబరాలు జరుపుకుంటారు. ఈ సంబరాలు జరుపుకునే రోజు అమవాస్య కావడంతో, చీకటిని పారద్రోలుతూ ప్రజల దీపాలతో తోరణాలు వెలిగించి, బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు. కాలక్రమంలో అదే దీపావళి పర్వదినంగా మారింది.

## సత్యం-శివం-సుందరం

పంచభూతాలలో ప్రధానమైనది అగ్ని. ఈ అగ్ని ప్రాణికోటి మనుగడకు ఉపకరించే తేజస్సును, ఆహారాన్ని ఐహికంగాను, విజ్ఞాన ధర్మగరిమను ఆధ్యాత్మికంగాను ప్రసాదిస్తుంది. ఈ దీపాల వెలిగింపు ద్వారా మూడు రంగులు ప్రధానంగా మనకు గోచరమవుతాయి. నీలము, పసుపు, తెలుపు- ఈ మూడు రంగులు మానవ మనుగడకు అవశ్యకమైన సత్త్వరజస్తమోగుణాల సమ్మేళనంగా ఆర్యులు చెబుతుంటారు. ఈ మూడు రంగులను జగతిని పాలించే లక్ష్మి, సరస్వతి, దుర్గలుగా భావిస్తారుట పౌరాణికులు. అంతేకాక సత్యం-శివం-సుందరం అవి దీప ప్రజ్వలన ద్వారా త్రిజగన్మాతలను ఆరాధించినట్లును, మానవులకు విజ్ఞానం, వివేకం, వినయాలకు సంకేతమని సందేశాత్మకంగా గ్రైకొంటారు భారతీయులు.

అంధతమిస్రంచ దక్షిణాయనమేవచ। ఉత్తరాయణే తస్మా జ్యోతిర్దానం ప్రశస్యతే ॥

'అంధతమిస్రము' అనేది ఒక నరకం, దక్షిణాయన పాపకాలం నుండి తప్పించుకొని తరించడానికి ఉత్తరాయణ పుణ్యకాలంలో జ్యోతిని దానం చేయుట ఉత్తమోత్తమమైన కార్యంగా భావిస్తారు హైందవులు. ఆశ్వయుజ మాసంలో వచ్చే బహుళ చతుర్థశి, అమావాస్యలు పరమ పవిత్ర పర్వదినాలు. భక్తి విశ్వాసాలతో, ఆనందోత్సాహాలతో దేశమంతటా పిల్లలూ, పెద్దలూ అందరూ కలసి జరుపుకునే పండుగ రోజులివి.

# దీపావళి అమావాస్య

మరుసటి రోజు దీపావళి అమావాస్య పండగ. పూర్తి అమావాస్య నాడు జరుపుకునే పండగలు మనకు రెండు ఉన్నాయి. మహాలయ అమావాస్య మరియు దీపావళి అమావాస్య! భాద్రపద బహుళ అమావాస్య మహాలయ అమావాస్య అయితే దీపావళి పండగ ఆశ్వయుజ బహుళ అమావాస్య నాడు జరుపుకుంటారు. ఈ పండగ రాత్రి పూట జరుపుకుంటారు. పాత వస్తువులను తీసివేసి, ఇల్లంతా శుభ్రపరచుకుంటారు. రకరకాల మిఠాయిలను చేసుకుంటారు.

సాయంకాలం సంధ్యా సమయమున గోగు కర్రలకు నూనె లో ముంచిన గుడ్డ పీలికలను ఒక చివర కట్టి, అవి వెలిగించి, వీధి గుమ్మాల్లో నేల మీద కొడుతూ 'దిబ్బి దిబ్బి దీపావళి, మళ్ళీ వచ్చే నాగులచవితి, పుట్ట మీద జొన్నకర్ర, పుటుక్కు దెబ్బ! అని పాడతారు. గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి, వెనక్కి తిరిగి చూడకుండా లోపలికి వెళ్ళి, కాళ్ళు, కళ్ళు కడుక్కుని శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలికి చీడలు పోయి, ఆరోగ్యంగా ఎదుగుతారని పెద్దల వాక్కు. తర్వాత ఇల్లంతా దీపాలతో అలంకరించి, వెలిగిస్తారు. దీపాలకు మట్టి ప్రమిదలను నువ్వుల నూనె వాడటం మంచిది.

(సాంఘికంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్యపరంగా పెద్దలు ఆనాడు ఏర్పరచిన ఇటువంటి వివిధ సాంప్రదాయాలు, వాటి విలువలు ఈ రోజుల్లో కనుమరుగవుతున్నాయి. ఒకరి మీద ఒకరు పోటీ పడి ఇంటి గోడల నిండా, తలుపులకీ చెట్లకీ ఎక్కడ పడితే అక్కడ విద్యుత్ దీపాలు పెట్టేసుకుంటున్నారు. దీపావళి నాడు మనం పెట్టుకోవలిసినవి లక్ష్మీ దేవికి ఇష్టమైన నువ్వుల నూనె దీపాలు. అంతే కానీ కొవ్వొత్తులు, విద్యుత్ దీపాలు కాదు. అవి పెట్టుకునే సమయాలు సందర్భాలు వేరే ఉన్నాయి. మరి అటువంటప్పుడు చక్కగా నూనె దీపాలు వెలిగించుకునే చోట ఏ పుణ్య ఫలాలు కలిగించని విద్యుత్ దీపాలు ఎందుకు చెప్పండి! ఇటువంటి కుసాంప్రదాయాలు పాటించడంవల్ల మన పిల్లలకు రేపటి రోజున పండగ అంటే ఏదో.. ఆరోజు మాత్రం నలుగురూ కలిసి ఓ నాలుగు సినిమా పాటలకు నాట్యం చెయ్యడం తప్పితే, అసలు ఆ ఆచారాలు, సాంప్రదాయాల మాటున ఉన్న విలువలు నేటి పిల్లలకు తెలియకుండా పోతున్నాయి. కాబట్టి దయచేసి పెద్దవాళ్ళు ఈ విషయంలో బాధ్యత తీసుకోవాలి)

వీధి గుమ్మంలో మరియు తులసమ్మ దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదల్లో నువ్వుల నూనె కానీ ఆవు నేతితో కానీ దీపాలు వెలిగించుకోవాలి. అయితే ఇంకో విషయం కూడా మనం గుర్తుంచుకోవాలి సుమండీ! అది ఏమిటంటే, మట్టి ప్రమిద క్రింద ఇంకో ప్రమిద పెట్టి, పై ప్రమిదలో వత్తులు, నూనె వేసి, దీపం పెట్టుకోవాలి. మనం వెలిగించే ప్రమిద కింద ఇంకో ఖాళీ ప్రమిద వుండాలన్న మాట! పిల్లలు, పెద్దలు మతాబులు, కాకరపువ్వొత్తులు, చిచ్చు బుడ్లు, టపాకాయల్లాంటివి వెలిగించి, దీపావళి జరుపుకుంటారు.

ప్రదోష సమయంలోనే లక్ష్మి దేవి పూజ చేస్తారు. ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తిస్తాయని అందరి నమ్మకం. వ్యాపారస్తులు తమ వ్యాపారం బాగా వృద్ధి అవుతుందని నమ్ముతారు. కొత్త బంగారు, వెండి ఆభరణాలు కొనుక్కుని పూజలో పెట్టుకుంటే శుభప్రదమని మన నమ్మకం! మార్వాడి వర్తకులకు దీపావళి తో కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. కొత్త ఖాతా పుస్తకాలను తెరుస్తారు. ఒకరికొకరు అభినందనలు తెలుపుకుని, మిఠాయిలను పంచుకుంటారు.

## బలి పాడ్యమి

నాలుగవ రోజు కార్తీక శుక్ల పాడ్యమి రోజున బలిపాడ్యమి గా జరుపుకుంటారు. ఈ రోజును బలి పాడ్యమి అని ఎందుకంటారో క్లుప్తం గా తెలుసుకుందాం. ప్రహ్లాదుని మనుమడైన బలి చక్రవర్తి రాక్షసరాజు. దేవతలతో సహా అందరిని ఓడించి, ఇంద్ర లోకాన్ని వశపర్చుకోవాలనే దురాశతో ఇంద్రునిపై దండెత్తాడు. రక్షించమని ఇంద్రుడు విష్ణుమూర్తిని వేడుకోవడంతో జగన్నాటక సూత్రధారి వామనుడి అవతారంలో దాన గుణం కలిగిన బలి చక్రవర్తిని మూడడుగులు దానం అడిగి 'ఇంతింతై వటుడింతంతై.....' అన్నట్లుగా ఒక అడుగుతో భూమిని, ఒక అడుగుతో ఆకాశాన్ని ఆక్రమించి, మూడవ అడుగుతో బలి శిరస్సు మీద పెట్టి, పాతాళ లోకానికి నెట్టేస్తాడు. కానీ బలి చక్రవర్తి యొక్క దాన గుణానికి మెచ్చి, సంవత్సరానికి ఒక్కసారి కార్తీక శుక్ల పాడ్యమి నాడు పాతాళం నుండి భూలోకానికి రావచ్చని వరమిస్తాడు. అందుకే ఈ పాడ్యమి నాడు బలిపాడ్యమి పేరుతో ప్రజలు వేడుక చేసుకుంటారు. అందుకే ఈ రోజు చేసే దానం వల్ల సర్వ శుభాలు కలుగుతాయని నమ్మకం. భార్యా భర్తలు ఒకరికొకరు కానుకలిచ్చుకుంటారు. ఈ పండుగ భార్యాభర్తల మధ్య సన్నిహిత్వాన్ని పెంచుతుంది. ఈ రోజున గోపూజ కూడా చేస్తారు. కొత్తగా పెళ్ళైన కూతుళ్ళను ఇంటికి పిలిచి కానుకలను ఇస్తారు.

## భగిని హస్త భోజనం - అన్న చెల్లెళ్ళ పండుగ

ఇక ఐదవ రోజైన విదియ నాడు అన్నా చెల్లెళ్ళ పండుగ చేసుకుంటారు. ఈ రోజునే 'భగినీ హస్త భోజనం' వేడుక చేసుకుంటారు. అన్నలు చెల్లెళ్ళ ఇంటికి వెళ్ళి, కానుకలు ఇచ్చి, చెల్లెలి చేతి భోజనం తిని వస్తారు. అన్న చెల్లెళ్ళ అనుబంధాలు బలపరుస్తుంది ఈ పండుగ వేడుక. ఈ పండుగ తో అయిదు రోజుల దీపావళి వేడుకలు ముగుస్తాయి.

ఈ విధంగా దీపావళి పండుగ, దీపాల పండుగ గా, పటాసుల పండుగ గా, పిల్లల పండుగ గా, భార్యాభర్తల పండుగగా , అన్నా చెల్లెళ్ళ పండుగగా, మనకు ఎన్నో రకాల విజ్ఞానాన్ని, వినోదాన్నిఅందజేస్తుంది. కానీ శబ్ద కాలుష్యాన్ని పెంచే పెద్ద పెద్ద చప్పుళ్ళతో పేలే టపాకాయలు కాల్చకుండా, వెలుగులు వెదజల్లే మతాబులు, కాకరపువ్వులు, భూచక్రాలు, విష్ణుచక్రాలు లాంటివి

కాల్చుకుందాం. కాకపోతే దీపాలను వెలిగించేటప్పుడు, టపాకాయలను పేల్చేటప్పుడు పిల్లలు, పెద్దలు, జాగ్రత్త వహించి, వదులుగా వుండే కాటన్ దుస్తులను మాత్రమె ధరించి, ఎటువంటి అవాంచనీయమైన సంఘటనలు జరగకుండా సంతోషంగా వచ్చే దీపావళి పండుగను జరుపుకోండి. అందరికీ దీపావళి శుభాకాంక్షలు!

## ఈ నాటి స్వీట్ తయారీ

మరి ఇప్పుడు మైసూర్ పాక్ తయారు చేసే విధానం చూద్దాం.

### మైసూర్ పాక్:

**కావలసిన వస్తువులు:**

ఒక గ్లాసు శనగ పిండి, రెండు గ్లాసుల పంచదార, రెండు గ్లాసుల నెయ్యి.

**తయారు చేయు విధానం:**

ముందుగా ఒక దళసరి మూకుడులో పొడి సెనగ పిండిని పచ్చివాసన పోయేలా వేయించి, పక్కన పెట్టుకోవాలి. ఒక దళసరి గిన్నెలో పంచదార వేసి అది కలవడానికి సరి పడా నీళ్ళు పోసి, పాకం పట్టుకోవాలి. తీగ పాకం వచ్చాక, అందులో ఉండ కట్టకుండా కలుపుకుంటూ, శనగ పిండిని వేసుకోవాలి. మధ్య మధ్య లో వేడి వేడి నెయ్యి గరిట తో పోసుకుంటూ కలుపుకుంటూ, పాకం కొంచెం ముదిరే దాకా ఉడకబెట్టుకోవాలి. సరి అయిన పాకం వచ్చి, తెల్ల నురుగు లాగా వచ్చి, గిన్నెను వదిలేస్తున్నప్పుడు, స్టవ్ ఆర్పేసి, ఒక పళ్ళానికి కొంచెం నెయ్యి రాసి, దాంట్లో ఈ పాకాన్ని వేసి ఆరబెట్టుకోవాలి. కొంచెం గట్టి పడ్డాక, ఒక చాకుతో బిళ్ళ ల్లాగా చతురస్రం కానీ, దీర్ఘచతురస్రాకారం లో కానీ కట్ చేసుకోవాలి. బాగా ఆరాక, ముక్కలుగా వస్తున్నప్పుడు తీసి డబ్బాల్లో పెట్టుకోవాలి.

## శ్రీ మహా లక్ష్మీ సాధనా రహస్యము - పులిజాల ఇందిరాదేవి, బెంగళూర్

## లక్ష్మీదేవి ఇంట అడుగు పెట్టాలంటే... ?

పూర్వం ఒక రాజు, మంత్రి మారువేషంలో రాజ్యంలో తిరుగుతుండగా ఒక బందిపోటు గుంపు వాళ్ళపై దాడి చేస్తారు. రాజు, మంత్రి వాళ్ళతో ప్రతిఘటిస్తుంటారు. అటువైపుగా వెళ్ళుతున్న రుద్రసేనుడు అది చూసి తన వంతు సాయం చేస్తాడు . దానికి మారువేషంలోవున్న రాజు మెచ్చి" నీకు ఏమి బహుమానం కావాలో కోరుకో" అని అంటాడు. కాని రుద్రసేనుడు "తమరు ఆపదలో ఉంటే కాపాడానేగాని ఏదో ఆశించి మాత్రం కాదు" అంటాడు. దానికి రాజు సంతోషించి "నీకు ఎప్పుడు ఏ సాయం కావాలన్న తనని కోరమని" చెప్పి వెళ్ళిపోతాడు.

ఇదంతా తన భార్య శాంతశీలకు చెబుతాడు రుద్రసేనుడు. అప్పుడు ఆమెకు ఒక విషయం గుర్తుకు వస్తుంది. అదేమిటంటే కొద్ది రోజులక్రితం తను కట్టెలకని అడవిలోకి వెళ్ళినప్పుడు అక్కడ ఒక మునీశ్వరుడు తారసపడతాడు. ఆ మునీశ్వరుడు "తల్లీ! ఒకవిషయం చెబుతాను శ్రద్ధగా విను. లోకమంతా చీకటిగా ఉండగా, అది కూడా శుక్రవారం రోజు ఎవరి ఇంట్లోను దీపం లేకుండావుండి నీ ఇంట్లో మాత్రం దీపం పెట్టి గుమ్మానికి అడ్డంగా కూర్చో అప్పుడు ఆ దీపపు వెలుగుని భరించలేక నల్లని చీర ధరించిన ఒకామె నీ ఇంట్లో నుంచి బయటకు వెళ్ళటానికి ప్రయత్నిస్తుంది.

అప్పుడు నువ్వామెని అడ్డగించి, బయట వెళ్ళితే లోపలికి రాకుడదని షరతు విధించు అప్పుడామె నేను లోపల వుండే ఈ వెలుగుని భరించలేను చీకటిలోకి వెళ్ళిపోతానంటుంది. ఇంకొకామె పట్టుపితాంబరాలతో ధగధగామెరిసే నగలతో ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంది. అమెనికూడా అడ్డగించి లోపలికి వెళ్ళితే బయటకు వెళ్ళకూడదు అని షరతు విధించు. అమె అప్పుడు బయటి చీకటిని భరించలేను లోపలికి వెళ్ళిపోతానంటుంది. ఆమె ఇంట్లోకి ప్రవేశించగానే నీవు ఐశ్వర్యవంతురాలవు అవుతావని మునీశ్వరుడు చెప్పినది గుర్తుకువస్తుంది . వెంటనే శాంతశీల రాజు వద్దకు వెళ్ళి తాను ఎవరో చెప్పి, వచ్చే శుక్రవారం రాజ్యంలో ఎవరి ఇంట్లోను దీపం పెట్టకుండా ఉండేలా చూడాలని కోరుతుంది .

వెంటనే రాజు ఆమె కోరిక మేరకు రాజ్యంలోఎవరు శుక్రవారంరోజు దీపం పెట్టకూడదని చాటింపు వేయిస్తాడు. మునీశ్వరుడు చెప్పినట్లు చేసి శాంతశీల ఐశ్వర్యవంతురాలవుతుంది. కాని శుక్రవారం ఎవరూ దీపం పెట్టకుండా రాజుగారితో ఆజ్ఞ వేయించినందుకు చాలా బాధపడుతూ వుంటుంది.

అప్పుడు లక్ష్మీదేవిని ప్రార్థించగా లక్ష్మీదేవి ప్రసన్నురాలై "ఇకపై ప్రతి శుక్రవారం సంధ్యాసమయంలో దీపం పెడతారో వారందరి ఇళ్లకు నేను వస్తాను" అని వరం ప్రసాదిస్తుంది. ఎవరైతే ప్రతి శుక్రవారం సంధ్యాసమయంలో తప్పకుండా దీపం వెలిగిస్తారో వారు శ్రీ మహాలక్ష్మి కరుణాకటాక్షానికి పాత్రులవుతారని చెప్పడానికి ఈ కథ మన పెద్దల ద్వారా ప్రచారంలో ఉంది.

# లక్ష్మీదేవి జన్మ రహస్యము

లక్ష్మీదేవి ఒక్కో మన్వంతరంలో ఒక్కొక్క రూపంలో అవతరించినట్టు పురాణాలు చెప్తున్నాయి. స్వాయంభువ మన్వంతరంలో భృగుమహర్షి, ఖ్యాతిలకు పుత్రసంతానం ఉన్నప్పటికీ కుమార్తెలు కూడా కావాలనే కోరిక అమితంగా ఉండడంతో, భర్త అనుమతితో ఖ్యాతి పుత్రికను ప్రసాదించమని దేవీని ప్రార్థిస్తూ తపస్సు చేయగా, ఆ తపస్సుకు మెచ్చిన జగన్మాత ప్రసాదించిన వరముచే భృగుమహర్షి దంపతులకు పుత్రికగా లక్ష్మీదేవి జన్మించినదనీ, స్వారోచిష మన్వంతరంలో లక్ష్మీదేవి అగ్నినుంచి అవతరించిందని చెపుతారు. ఔత్తమ మన్వంతరంలో జలరాశి నుండి, తామస మన్వంతరంలో భూమినుండి, రైతవ మన్వంతరంలో బిల్వవృక్షం నుండి, చాక్షుస మన్వంతరంలో సహస్రదళ పద్మం నుండి వైవస్వత మన్వంతరంలో క్షీరసాగరంలో నుండి ఆవిర్భవించినట్లు పురాణాల ప్రకారం వెల్లడవుతోంది. ప్రస్తుత వైవస్వత మన్వంతరంలో లక్ష్మీదేవి జన్మించిన రోజైన ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిన లక్ష్మీజయంతిని మనం వైభవోపేతంగా జరుపుకుంటాం. వైవస్వతంలో శ్రీమహాలక్ష్మీదేవి ఆవిర్భావం ఈ విధంగా సంభవించింది.

పూర్వం ఒకసారి దూర్వాస మహాముని కల్పవృక్షమాలను దేవేంద్రునికి బహూకరించగా దాని విలువ తెలియక దేవేంద్రుడు, తనను అవమానించినట్లుగా భావించి, ఆ మాలను తన వాహనమైన ఐరావతానికి ధరింపచేస్తాడు. ఆ ఏనుగు ఆ మాలను కిందపడేసి, కాళ్ళతో తొక్కి ముక్కలు చేస్తుంది. అది చూసిన దూర్వాస మహాముని కోపోద్రిక్తుడై "ఈ దేవేంద్రుని రాజ్యం నుండి లక్ష్మి వెళ్ళిపోవుగాక" అని శపిస్తాడు. శాపఫలితంగా స్వర్గలోకంలో ఐశ్వర్యం నశించిపోతుంది. రాక్షసులు స్వర్గంపైకి దండయాత్రలు చేస్తారు. స్వర్గాన్ని స్వాధీనం చేసుకుంటారు.

దీంతో దేవేంద్రాది దేవతలు బ్రహ్మదేవుని వద్దకు వెళ్ళి జరిగిన వృత్తాంతాన్ని తెలిపి శరణువేడతారు. బ్రహ్మదేవుడు ఇంద్రాది దేవతలను వెంటపెట్టుకుని విష్ణువువద్దకు వెళ్ళి పరిస్థితిని వివరిస్తాడు. క్షీరసాగర మథనం ద్వారా అమృతాన్ని ఉద్భవింపచేసి, ఆ అమృత బలంతో రాక్షసులను సంహరించాలని విష్ణుమూర్తి సూచిస్తాడు.

క్షీరసాగరమథనంలో ముందుగా ఉద్భవించిన హాలాహలాన్ని ఈశ్వరుడు సేవించగా, తరువాత సురభి అనే కామధేనువు, ఉచ్చైశ్రవం అనే అశ్వం, పిమ్మట ఐరావతం, కల్పవృక్షం, వీటన్నింటి తరువాత ఆ క్షీరాబ్ధి నుంచి ఉత్తరఫల్గుణి నక్షత్రంలో శ్రీమహాలక్ష్మి ఉద్భవించింది. ఇది వైవస్వత మన్వంతరంలో శ్రీ మహాలక్ష్మి జననం వెనుక ఉన్న గాథ. ఆ రోజునే మనం 'లక్ష్మీ జయంతి' గా శ్రీమహాలక్ష్మిని ఆరాధిస్తుంటాం. భక్తిశ్రద్ధలతో ఆ రోజున మహాలక్ష్మిని ఆరాధిస్తే లక్ష్మీ కటాక్షం సిద్ధిస్తుంది. సిరిసంపదలతో పాటు కీర్తి దక్కుతుంది. బుద్ధి వికాసం కలుగుతుంది. అన్నింటా జయం లభిస్తుంది. బలము, మేధస్సు, ఆరోగ్యం ఇత్యాదివి సంప్రాప్తిస్తాయి.

లక్ష్మీదేవి ఒక్కొక్క మన్వంతరంలో ఒక్కోరీతిలో ప్రకటితమయినట్లు పురాణాలు తెలుపుతున్నాయి. 1. స్వాయంభువ మన్వంతరంలో - భృగువు, ఖ్యాతిల పుత్రికగా జననం. 2. సార్వోచిష

మన్వంతరంలో - అగ్ని నుండి అవతరణ. 3. ఔత్తమ మన్వంతరంలో - జలరాశి నుండీ, 4. తామస మన్వంతరంలో - భూమి నుండీ, 5. రైవత మన్వంతరంలో - బిల్వవృక్షం నుండీ, 6. చాక్షుష మన్వంతరంలో - సహస్రదళ పద్మం నుండీ, 7. వైవస్వత మన్వంతరంలో క్షీరసాగరంలో నుండి ఆవిర్భవించినట్లు తెలుస్తుంది.

ఇది ఇలా ఉండగా, దక్షప్రజాపతి స్తన ప్రదేశం నుంచి ఉద్భవించినవాడు ధర్ముడు. ఈ ధర్ముడనే ప్రజాపతి భార్యల్లో ఒకరైన సాధ్య వలన నలుగురు పుత్రసంతానం కలగగా, ఆ సంతానంలో ఒకరు నారాయణుడు. నారాయణుడు తన సోదరులైన నరుడు, హరి, కృష్ణుడులతో కల్సి తపస్సు చేయుచుండగా, ఆ తపస్సును భంగం చేయడానికి అప్సరసలు రాగా, నారాయణుడు తన విశ్వరూపాన్ని చూపడంతో వారు (అప్సరసలు) వెళ్ళిపోయారు. ఇది విన్న భృగుమహర్షి కుమార్తె లక్ష్మీదేవి నారాయణుడే తన భర్త కావాలని తపస్సు చేయగా, అది మెచ్చిన నారాయణుడు ప్రత్యక్షమై, ఆమె కోరిక ప్రకారం తన విశ్వరూపాన్ని చూపించి, వివాహానికి సిద్ధం కాగా, దేవేంద్రుడు మధ్యవర్తిగా, ధర్ముడు పురోహితుడిగా కళ్యాణం జరిపించినట్లుగా విష్ణుపురాణ కథనం. ఇదొక్కటే అమ్మవారు గర్భసంజాత ఘటన.

ఇక ప్రస్తుత వైవశ్వత మన్వంతరంలోని లక్ష్మీ జననగాధను వివరంగా తెలుసుకుంటే..పూర్వం ఒకసారి దుర్వాసమహాముని కల్పవృక్షమాలను దేవేంద్రునికి బహుకరించగా, దేవేంద్రుడు ఆ మాలను తనవాహనమైన ఏనుగుకు వేయగా, ఆ ఏనుగు ఆ మాలను క్రిందపడవేసి కాళ్ళతో తొక్కి ముక్కలు చేయగా, ఇది చూసిన దుర్వాసుడు కోపోద్రిక్తుడై - 'నీ రాజ్యం నుండి లక్ష్మి వెళ్ళిపోవుగాక' అని శపించెను. శాపఫలితంగా స్వర్గలోక ఐశ్వర్యం నశించగా, రాక్షసులు దండయాత్ర చేసి స్వర్గాన్ని స్వాధీనం చేసుకోగా, దేవేంద్రాదులు బ్రహ్మాదేవుడు వద్దకు వెళ్ళి జరిగిన విషయాలు మొరపెట్టుకున్నారు. బ్రహ్మాదేవుడు ఇంద్రాది దేవతలను వెంటబెట్టుకొని విష్ణువు వద్దకు వెళ్ళి వివరించగా, అమృతాన్ని స్వీకరించి బలాన్ని పొంది రాక్షసులను ఓడించవచ్చని, అందునిమిత్తం క్షీరసాగరాన్ని మధించాలని విష్ణువు సలహా ఇవ్వగా, దేవతలకొక్కరికి క్షీరసాగరాన్ని మధించడం సాధ్యముకాదు కనుక రాక్షసుల సహాయాన్ని తీసుకొని అందుకు సిద్ధమయ్యారు.

క్షీరసాగరమధనం :- మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే మహాసర్పాన్ని త్రాడుగా చేసుకొని చిలుకుతుండగా, మందరగిరి పట్టుతప్పి మునిగిపోతున్న తరుణంలో శ్రీకూర్మమై తన మూపుపై పర్వతాన్ని నిలుపుకొని, ఇక క్షీరసాగరమధనం కొనసాగించమని ఆనతిచ్చిన ఆర్తత్రాణపరాయణుడు "శ్రీ మహావిష్ణువు".

క్షీరసాగర మధనం జరిగినప్పుడు - ముందుగా ఉద్భవించిన హాలాహలాన్ని లోకశ్రేయస్సుకై 'శివుడు' స్వీకరించి 'నీలకంఠుడు' కాగా, లోకకల్యాణం కోసం, భర్తకు విషం మింగమన్న పార్వతీదేవి 'సర్వమంగళ' గా ప్రసిద్ధి పొందారు. ఈ ఘటన మాఘబహుళ చతుర్దశినాటి రాత్రి జరిగింది. విషాన్ని హరించి, శివుడు లోకానికి మంగళం కల్గించినందున, ఈ దినం "శివరాత్రి" అయింది.

ఇదియే కాక, ఇదే రోజున శివలింగ ఆవిర్భావం జరిగినట్లు, అందుచే ఈ దినం శివరాత్రి పర్వదినం అయినట్లు లింగపురాణం ద్వారా తెలుస్తుంది.

ఆ తర్వాత మరల కొనసాగిన సముద్రమధనంలో 'సురభి' అనే కామదేనువు జన్మించగా ఋషులు యజ్ఞకర్మల నిమిత్తం దీనిని స్వీకరించారు. తర్వాత 'ఉచ్ఛైశ్రవం' అనే తెల్లని అశ్వం జనించగా దానిని బలి స్వీకరించాడు. ఆ పిమ్మట ఐరావతం, కల్పవృక్షం మొదలగునవి జనించగా ఇంద్రుడు వాటిని స్వీకరించాడు. అనంతరం క్షీరాబ్ధి నుంచి శ్రీ మహాలక్ష్మి ఉద్భవించింది. ఆ శుభదినం ఉత్తరఫల్గునీ నక్షత్రంతో వున్న ఫాల్గుణశుద్ధపూర్ణిమ. మనం జీవిస్తున్నకాలం వైవస్వతమన్వంతరం కనుక ఈ విధంగా క్షీరాబ్ధి నుండి ఆవిర్భవించిన ఈ దినమునే "లక్ష్మీజయంతి"గా జరుపుకోవాలన్నది శాస్త్రవచనం.

## ప్రాదుర్భవమే కాదు... పరిణయం కూడా !

ఈ శుభదినం లక్ష్మీదేవి ప్రాదుర్భవంతో పాటు పరిణయం కూడా జరిగినదినం. లక్ష్మీదేవి ఆవిర్భవించగానే తనకి తగిన వరుడెవ్వడా అని అందర్నీ చూస్తూ, సకలసద్గుణవంతుడు, అచ్యుతుడు, ప్రేమైక హృదయుడు, ఆర్తత్రాణ పరాయణుడు విశ్వవ్యాపకుడు అయిన శ్రీ మహావిష్ణువును కాంచి, పుష్పమాలను విష్ణువు మెడలో వేసి, వరించింది ఆ శుభసమయమునే!

సాధురక్షకుండు షడ్వర్గ రహితుండు

నాదుడయ్యేనేసి నడప నోపు

నితడే భర్త! యనుచు నింతి సరోజాక్షు

బుష్పదామకమున బూజ సేసె !

'వక్షో నివాస మకరోత్ పరమం విభూతే / యత్రస్థితైధయత సాధిపతీం స్త్రీలోకాన్' ...

అంటూ లక్ష్మీదేవి విష్ణువు వక్షస్థలాన్నే తన నివాసంగా చేసుకుంది.

లక్ష్మి అనుగ్రహమంటే సిరిసంపదలే కాదు, ఆమె అనుగ్రహం ప్రధానంగా ఎనిమిదిరకాలుగా ఉంటుంది. అవి – ధనం, ధాన్యం, గృహం, సంతానం, సౌభాగ్యం, ధైర్యం, విజయం, మోక్షం!

శుచి శుభ్రతలను పాటిస్తూ, భక్తిశ్రద్ధలతో లక్ష్మీదేవిని ఆరాదిస్తే ఆమె అనుగ్రహం పొందగలం. తద్వారా లక్ష్మీదేవి అనుగ్రహంతోనే సిరిసంపదలతో పాటు కీర్తి, మతి, ద్యుతి, పుష్టి, సమృద్ధి, తుష్టి, స్మృతి, బలం, మేధా, శ్రద్ధ, ఆరోగ్యం, జయం ఇత్యాదివి లభిస్తాయి.

లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగాధామేశ్వరీం ।

దాసీభూత సమస్తదేవవనితాం లోకైకదీపాంకురామ్ ।

శ్రీమన్మందకటాక్షలబ్ధవిభవ బ్రహ్మేంద్రగంగాధరం ।

త్వాం త్రైలోక కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ॥

క్షీర సాగర మధనం చేసినప్పుడు కామధేనువు , చంద్రుడు , లక్ష్మి , ధన్వంతరి, కల్పవృక్షం, అమృతం, విషం , జేష్ఠ దేవి కూడా పుట్టింది. లక్ష్మిని చూడగానే శ్రీమహా విష్ణువు పెళ్లి చేసుకోవాలి అనుకున్నాడు. అప్పుడు లక్ష్మి దేవి నాకంటే ముందు జేష్ట దేవి అక్క పుటింది తనకి పెళ్లి కాకుండా నాకు పెళ్లి ఎలాగా!!! ముందుగా అక్కకి తగిన వరుడ్ని చుడండి అందంట. అప్పుడు శ్రీ మహావిష్ణువు అలోచించి, ఉదాలక మహర్షిని పిలిచాడు. ఆయనని జేష్ట దేవిని పెళ్లిని చెసుకొమన్నాడు. ఉధాలక మహర్షి శ్రీమహావిష్ణు భక్తుడు, నిష్టా గరిష్టుడు, అందుకని విష్ణు ఆజ్ఞ నెరవేర్చడానికి పెళ్లి చేసుకున్నాడు. పెళ్లి అయిన తరువాత జేష్ఠ దేవి మహర్షితో పాటు ఇంటికి వెళ్ళింది.

మహర్షి నిష్టాగరిష్టుడు కావటం వలన పొద్దున్నే లేచి సంధ్యావందనం, అగ్నిహోత్రం చేయటం, దీపం పెట్టుకోవడం, ఇంట్లో పరిశుభ్రంగా పెటుకునేవాడు. ఇది చూసి జేష్ఠ దేవి భోరున ఏడవటం మొదలు పెట్టింది. మహర్షి ఎందుకు ఏడుస్తున్నావ్ అని ఆడగగా నేను సంధ్యావందనం చేసుకునే చోట ఉండలేను, నిత్యా అగ్నిహోత్రం చేసే చోట ఉండలేను, నిత్యదీపం పెట్టుకునే చోట ఉండలేను, నిత్యం పరిశుబ్రంగా ఉండే చోట ఉండలేను, తెల్లవారితే ఇంటి ముందు ముగ్గులు ఉన్న చోట నేను ఉండలేను అని ఏడ్చింది.

సరే నీకు అనువయిన చోటు వెతికి వస్తాను అప్పటి వరుకు నువ్వు రావి చెట్టు మొదట్లో ఉండమని చెప్పి వెతకడానికి వెళ్ళాడు. ఆమె భోరున ఏడవటం మొదలు పెటడం వలన ఆమె ఏడవటం విష్ణు లోకానికి వినపడింది. అది విని లక్ష్మి దేవి అదిరిపడి తన అక్క ఎందుకు ఏడుస్తుందో కనుకోమని శ్రీ మహా విష్ణువికి చేప్పగా , శ్రీ మహా విష్ణువు దిగి వచ్చి ఏమయిందని జేష్ఠ దేవిని అడగగా, జేష్ఠ దేవి తన భర్త తనని వదిలి వెళ్ళాడనీ..... తనకు సరి అయిన నివాసం లేదని విష్ణువుకి చెప్పింది. అప్పుడు విష్ణువు "నీకు ఇదే సరి అయిన నివాసం, నేను ఇక్కడ అశ్వద్ధ వృక్ష రూపం లో వున్నాను నువ్వు ఈ మొదట్లో వుండడం వలన నీకు రక్షణ ఉంటుంది. అందుకని రోజు ఈ అశ్వధ వృక్షం తాకకూడదు . ఇక్కడ శని కూడా వున్నాడు కాబటి శనివారం మాత్రమే తాకవచ్చు" అని చెప్పాడు.

ఈ వృక్షంలో శ్రీ మహా విష్ణువు ఉన్నాడు కాబట్టి ఇంట్లో ఈ మొక్క లేస్తే పీకి పాడేయకుడదు. నీటి సరఫరా ఉన్న చోట నాటాలి. వైధవ్యం ఉన్నవాళ్ళు , శని దోషాలు ఉన్నవాళ్ళు , సంతానం కావాలి అనుకునే వాళ్ళు , కుజ , నాగ దోషాలు ఉన్నవాళ్ళు రావి చెట్టుకి ప్రదక్షిణం చేయటం వలన మంచి ఫలితాలు కలుగుతాయి .

## గుడ్లగూబ లక్ష్మీదేవికి వాహనం ఎలా అయ్యింది?

మనం లక్ష్మీదేవి చిత్రపటాన్ని చూసినపుడు ఆమెకు గుడ్లగూబ వాహనంగా ఉండటాన్ని చూస్తుంటాం. లక్ష్మీదేవికి గుడ్లగూబ ఎలా వాహనమయ్యింది? అనే ప్రశ్న మనల్ని పట్టి పీడిస్తుంది. దానికి సమాధానంగా పురాణాలలో ఓ కథ కనబడుతోంది. ఒకప్పుడు కౌశికుడు అనే ఒక గొప్ప విష్ణుభక్తుడు ఉండేవాడు. అతడు గొప్ప సంగీత విద్వాంసుడు. సుమధురమైన తన గానమాధుర్యంతో

మహావిష్ణువుని ప్రసన్నం చేసుకున్నాడు. స్థూలశరీరాన్ని వీడిన తరువాత విష్ణులోకాన్ని చేరుకున్నాడు. శ్రీహరి తన ప్రియభక్తుని స్వాగతించి అతని గౌరవార్థం ఆంతరంగిక సంగీతసభ ఒకటి ఏర్పాటుచేసాడు. ఆ సభలో దేవర్షి నారదునికి ప్రవేశం లభించలేదు. తుంబరునికి సకల మర్యాదలతో స్వాగతం చెప్పారు. తనకు ప్రవేశం లేకపోవడం అటుంచి తన ప్రత్యర్థి అయిన తుంబరునకు స్వాగత సత్కారాలు లభించడం చూచిన నారదుడు మండిపడ్డాడు. అయినా, తమాయించుకుని లక్ష్మీదేవి మందిరంలో నుంచి లోనికి పోవడానికి ప్రయత్నించాడు. అక్కడ కూడా ఆ దేవి చెలికత్తెలు అడ్డుపెట్టారు. దానితో నారదుడు ఆ మహాలక్ష్మిని శపించాడు. అదితెలిసిన వెంటనే లక్ష్మీనారాయణులు నారదుని ముందు ప్రత్యక్షమైయ్యారు. తమను మన్నించమని వేడుకున్నారు. అప్పటికి నారదుని కోపం శాంతించింది. తన తొందరపాటుకు పశ్చాత్తాపం మొదలైంది. శరీరమంతా చెమటలు పట్టాయి.

కీలెరిగి వాత పెట్టడం బాగా తెలిసిన నారాయణుడు చేసిన దానికి సిగ్గు పడుతున్న నారదుని చూచి అన్నాడు - 'నారదా! నీ కోపకారణం నాకు తెలియును. నిజానికి భక్తి జ్ఞానములందు, శీల వర్తనములందు తుంబరుడు నీకన్న గొప్పవాడు, గర్విష్టి కాడు. కపట భక్తిని ప్రదర్శించు వారెన్ని తీర్థాలు సేవించినప్పటికి వ్యర్థం. భక్తిశ్రద్ధలతో నన్నుకొలుచువారలకు అవశ్యం వశ్యుడనే. సంగీతం చేత ననుజేరవచ్చునని చాటి చెప్పుటకే కౌశిక తుంబరులను నేను సత్కరించాను. నీ శాపానికేమీ బాధ పడటం లేదు. లోకహితమే జరుగుతుంది. చింతించ వద్దు" అన్నాడు. నారదునికి అప్పటికి జ్ఞానోదయమైంది. "ఓ దేవదేవా! నా తప్పులను క్షమించుము. అవివేకివలె ప్రవర్తించాను. నన్ను కాపాడుము. తుంబర కౌశికులవలె సంగీతంలో మేటినైతే ఇంతటి విపరీతం జరిగి ఉండేది కాదు కదా!' అంటూ కట్టెలు తెంచుకుని ప్రవహిస్తున్న కన్నీటి వరద మధ్య నారదుడు నారాయణుని పాదాలమీద పడ్డాడు.

భక్తుని పశ్చాత్తాపం భగవంతుని హృదయాన్ని కరిగించింది. తన దివ్యహస్తాలతో నారదుని పైకి లేపాడు. ధైర్యం చెప్పాడు. సంగీతం నేర్చుకోవాలన్న కుతూహలం నిజంగా ఉంటే తాను చెప్పినట్లు చేయమన్నాడు. ఉత్తరాన మానససరోవరానికి అవతల ఒక పర్వత శిఖరం ఉంది. దాని మీద ఒక దివాంధం ఉంది. ఆ ఉలూకపతికి శుశ్రూష చేసి సంగీతంలో మేటివి కమ్మని దీవించాడు. శ్రీమన్నారాయణునికి కృతజ్ఞతలు ప్రకటిస్తూ చెతులు జోడించిన నారదుడు సెలవుపుచ్చుకున్నాడు.

వెంటనే మనోవేగంతో మానససరోవరం చేరుకున్నాడు. కమ్మని సంగీతం అస్పష్టంగా వినిపిస్తోంది. తెరలు తెరలుగా వస్తున్న ఆ గానమాధుర్యాన్ని పట్టుకుని ఆవలి గిరిశిఖరం చేరాడు. గంధర్వ, కిన్నెర, కింపురుష, అప్సరాసాదులెందరో అక్కడ సంగీతాభ్యాసం చేస్తున్నారు. వారి మధ్య గురుపీఠం మీద దివ్యకాంతులతో ప్రకాశిస్తున్న 'గానబంధు' నారదుని చూడగానే వినయంతో ఆశనం దిగి ఎదురేగాడు. ఆనందంగా ఆసనం చూపి కుశలప్రశ్నలు వేసాడు. వచ్చిన కారణం చెప్పమని ప్రార్థించాడు.

నారదుడు గానబంధు వినయానికి, సంగీత పాటవానికి ఆశ్చర్యపోయాడు. తనకు తెలియని ఈ సంగీత వేత్త ఎవరని ఆలోచనలో పడ్డాడు. అతడెవరైతేనేం! తనకు కావలసింది సంగీతవిద్య. ఉలూకపతికి నమస్కరించి, జపతపాదులకు సాధ్యంకాని శ్రీహరిని తుంబుర కౌశికులు గానమాధుర్యంతో వశం చేసికొన్నారని, తనకూ అలాంటి దివ్యగాన విద్యను ప్రసాదించమని వేడుకున్నాడు. గానబంధు, నారదుని ఆంతర్యం గ్రహించి ముందు తానెవరో వివరింప సాగాడు –

పూర్వం భువనేశుడనే రాజు ఉండేవాడు. అతడు చాలా జాలి గుండెగలవాడు. ధర్మవర్తనుడు. సంప్రదాయానుసారం ధర్మకార్యాలన్నీ క్రమం తప్పకుండా నిర్వహించాడు. అటువంటి ఉత్తమ పాలకుడు సంగీతాన్ని మాత్రం నిషేధించాడు. ఎవరైనా గానాలాపన చేస్తే మరణశిక్ష విధించమని మంత్రులకు చెప్పాడు. భగవంతుని కూడా భక్తిగీతాలతో స్తుతించకూడదని చాటించాడు. ఒకరోజు హరిమిత్రుడు అనే భక్తుడు రాజాజ్ఞను మరచిపోయి భగవంతుని కీర్తిస్తూ గానం చేసాడు. ఆ గానమాధుర్యంలో మునిగిపోయిన ప్రజలు కూడా మైమరిచి సంగీత కీర్తనాదులతో భగవంతుడిని కీర్తించారు. వెంటనే రాజబటులు వచ్చారు. హరిమిత్రుని రాజు ముందు నిలబెట్టారు. రాజు ఆలోచించాడు. పాడినవాడు బ్రాహ్మణుడు. బ్రహ్మహత్య మహాపాపం. మరణశిక్షతో సమానమైనది రాజ్యబహిష్కరణ. ఇలా ఆలోచించి హరిమిత్రుని సంపదనంతా స్వాధీనం చేసికొని రాజ్యం నుండి వెళ్లగొట్టాడు.

కాలచక్రం తిరగడం మానదుకదా! కొంతకాలానికి రాజు మరణించాడు. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు. అలాగే గిట్టినప్రాణి కూడ పుట్టక తప్పదు. నరుడుగా మరణించిన రాజు గుడ్లగూబగా జన్మించాడు. దివాంధజన్మ కాబట్టి రాత్రులందే ఆహారం సంపాదించుకోవాలి. తిండి ఒక సమస్యగా తయారయింది. పురాకత దోషఫలితం కాబోలు ఒకసారి నాలుగు రోజులైనా ఆహారం దొరగలేదు. ఆకలి దుర్లభమైపోయింది. చివరికి మరణాన్ని ఆహ్వానించాడు. అతడు పూర్వజన్మలో చేసికొన్న సుకృతం వల్ల మరణ దేవత యమధర్మరాజు వచ్చి ఎదురుగా నిలబడ్డాడు. ప్రాణం తీయకుండా ఎదురుగా నిలబడ్డ యముని చూచి 'ధర్మరాజా! ఎందుకు ఈవిధంగా నన్ను బాధ పెడుతున్నావు? నేను గతజన్మలో రాజుగా ప్రజలపై ఎంతవరకు దయాదక్షిణ్యాలు చూపించాలో అంతవరకు చూపించాను. నీవెందుకు నాపై దయ చూపవు?' అన్నాడు భువనేశుడు. దివాంధ స్థితికి యమధర్మరాజు జాలి పడ్డాడు. తాను చేసిన తప్పేమిటో తెలియకుండా ఎవరైనా శిక్ష అనుభవించడం ధర్మం కాదు కదా! తెలిసినప్పుడే కదా పశ్చాత్తాపం కలిగేది! అలా ఆలోచించి అసలు విషయం చెప్పాడు.

“దివాంధమా! నీవు రాజుగా ఉన్నప్పుడు అనేక సత్కార్యాలు చేసినమాట నిజమే. కాని పరమాత్ముని వేద మంత్రాలతో మాత్రమే స్తుతించాలని శాసించడం నీ మూర్ఖత్వం. పరమపావనమైన సంగీతంతో హరికీర్తన చేసిన హరిమిత్రుని శిక్షించిన పాపం తక్కువైనదా! ఆ పాప ఫలితం కొండంతయై నీకు లభించిన పుణ్యఫలానికి మించిపోయింది. అదే నేడు నిన్ను పట్టిపీడిస్తోంది. విష్ణుభక్తులకు చేసిన కీడు నీకీ అవస్థ తెచ్చిపెట్టింది. దీనినుండి బయట పడటం ఎవరికీ సాధ్యం కాదు” అన్నాడు.

సమవర్తి చెప్పింది విన్నాక గాని, దివాంధానికి తాను చేసిన తప్పేమిటో అర్థం కాలేదు. ఏ మార్గంలోనైనా భగవంతుని స్తుతించ వచ్చన్న జ్ఞానం కలిగింది. చేసిన తప్పుకు క్షమించి, ఎలాగైనా బయటపడే మార్గం చూపించమని ధర్మదేవత పాదాలమీద పడ్డాడు. యముని హృదయం కూడా ద్రవించింది. "ఉలూకరాజా! చేసిన తప్పుకు శిక్ష అనుభవింపక తప్పదు. దీనికి మించిన శిక్ష అనుభవించినచో శిక్షాకాలం తగ్గుతుంది. అంగీకరిస్తే ఆ గుహలోని వేళ్ళు. అందులో నీ గత జన్మ దేహముంది. అందుండి రోజుకు కొంత మాంసాన్ని చీల్చుకుని భక్షించు. అది పూర్తి అయిన తదనంతరం నీకు శుభం కలుగుతుంది" అని దీవించి వెళ్ళాడని తన గతజన్మస్మృతులను వివరించాడు గానబంధు.

"ఓ మహర్షి! ఆ దురదృష్టవంతుడను నేనే! ఆ తరువాత నేనొక రోజున నా శవం వద్ద కూర్చొని ఉండగా, దివ్య తేజస్వియైన ఒక బ్రాహ్మణుడు రథంలో పోతూ నా ముందున్న శవమును చూచి రథాన్ని నిలిపాడు. దగ్గరకొచ్చి చూసి, 'ఇది భువనేశుని కాయము వలెనున్నది. ఇక్కడ ఎందుకు పడియున్నది? దీనిని యీ పక్షి భక్షించుటేమి?" అంటూ ఆశ్చర్యాన్ని ప్రకటించాడు. అప్పటికి నేను ఆ విప్రుని గుర్తించాను. అతడు నా చేత బహిష్కరింపబడిన హరిమిత్రుడు. వెంటనే అతని పాదములపైబడి ప్రార్థించాను. తప్పుకు క్షమించమని అడిగాను. దుఃఖాశ్రువులు నేల రాలుతుండగా యమధర్మరాజు తెలియజెప్పిన విషయమంతా వివరించాను. హరిమిత్రుడది విని చలించిపోయాడు. తన అంతరంగ భావమునకనుగుణంగా ఇలా పలికాడు. 'నీ బాధలు చూస్తుంటే నాకెంతో విచారం కలిగింది. నీవు నాయెడల చూపిన కాఠిన్యం నేను ఆరోజునే మరచాను. నీవనుభవించిన బాధలిక చాలు. ఈ క్షణం నుండి నీకు బాధ అన్నది లేకుండునుగాక! గొప్ప సంగీత విద్వాంసుడవై లోకంలో ఉత్తమ సంగీత విద్యను బోధింతువు గాక!' అంటూ అతడు నా కృతజ్ఞతను స్వీకరించి వైకుంఠానికేగాడు. వాని దీవనలు ఫలించి నేనిట్లున్నాను" అంటూ గానబంధు తన కథనంతా వివరించాడు.

ఆ తరువాత నారదుడు గానబంధు విద్వాంసుని శిష్యుడయ్యాడు. తొలిరోజునే సంగీతం ఎలా నేర్చుకోవాలో అనే విషయం మీద పాఠం చెప్పాడు. సంగీతం ఒక దివ్యకళ అన్నాడు. తపంతో గాని, తామసంతో కాని అది పట్టుబడదన్నాడు. కళ కోసం జీవితాన్ని అర్పించాలి అన్నాడు. కష్టపడి నిరంతరం సాధనచేస్తే ఎవరైనా అపురూపమయిన ఈ కళలో ఆధిక్యం సాధించవచ్చన్నాడు. గౌరవ భావం మొహంలో ఉట్టిపడుతుండగా వినయంగా తలవంచుకొని ఆలకించాడు నారదుడు. ఆ సాధన అలా వేయేళ్లు గడిచాయి. కఠోరమైనదీక్షతో నారదుడు 3,60.006 రాగాలలో మంచి ప్రావీణ్యం గడించాడు. సహపాఠులంతా పొగిడేస్తుంటే సంగీతంలో ఇక తనకు తిరుగులేదనే గర్వంతో ఉబ్బిపోయాడు. అమితానందంతో గురువును జేరి కృతజ్ఞతలు చెల్లించాడు. గురుదక్షిణ చెల్లిస్తాను. ఏమికావాలో సెలవిమ్మన్నాడు. ఎంతటి కోరికైనా సంశయింప వద్దన్నాడు.

శిష్యుని పలుకులు విన్న ఆ గురువు ఎంతగానో సంతోషించాడు. 'ఓ మహర్షి! దేవర్షులైన మిమ్ము నేనేమి కోరగలను! దివాంధమునకు వలసిన అవసరములేమి ఉంటాయి? శిష్యుడవైనందున ఏదో ఒకటి కోరుకొనక తప్పదు. ఈ ధరాతలం నిలిచి ఉండునంత వరకు సంగీతకళతోపాటు నేను

సహితం లోకంలో గుర్తుండేలా వరము ప్రసాదింపుము' అని మనసులోని మాట బయట పెట్టాడు. నారదుడు విశాలంగా నవ్వాడు. 'గురువర్యా! ఇది మరీ చిన్న కోరిక. ఈ చిరుకోరిక మీకున్న సంగీత పాండిత్యం తీర్చగలదు. శిష్య ప్రశిష్య కోటి వలన భూతలమున సంగీతకళ నిలిచియున్నంత వరకు మీ కీర్తికి చ్యుతి లేదు. మీరు చేసిన ఈ మహోపకారమునకు గురుదక్షిణగా లక్ష్మీనారాయణుల కటాక్షము, వారి సేవాభాగ్యమును, శాశ్వత సన్నిధానమును ప్రసాధిస్తున్నాను. ప్రళయం సంభవించినవేళ శ్రీ మహావిష్ణువునకు గరుత్మంతునివలె శ్రీమహాలక్ష్మికి నీవు వాహనమై తరియింతువు గాక!' అంటూ శిష్యునిగా కానుకను, దేవర్షిగా వరమును సమర్పించి సెలవు తీసుకొన్నాడు. ఆ విధంగా గానబంధు అనే గుడ్లగూబ లక్ష్మీదేవికి వాహనమైంది.

## చంచల స్వరూపిణి...

లక్ష్మీదేవి ఒకచోట స్థిరంగా ఉండదనేది జగమెరిగిన సత్యమే. గర్విష్ఠులు, ఈర్ష్యాద్వేష పూరితుల ఇంట్లో లక్ష్మీదేవి కొలువై ఉండదనడానికి దుర్యోధనుని ఉదంతమే ప్రబల ఉదాహరణ. ఒకరోజు తన తండ్రి ధృతరాష్ట్రుని ముందు నిలిచిన దుర్యోధనుడు, పాండవాదులపట్ల తనకు గల అక్కసునంతా వెళ్ళగక్కుతాడు. పాండవులు సంపదల మధ్య తులతూగిపోతున్నారనీ, లెక్క లేనంత మంది భృత్యులతో, రాజప్రాసాదాలతో విలసిల్లుతున్నారని, అటువంటి ఐశ్వర్యం తన సొంతం కావాలంటే, తనేం చేయాలో చెప్పాలంటూ అభ్యర్థిసాడు. కొడుకు మాటలను విన్న ధఅతరాష్ట్రుడు, పాండవుల్లా ఐశ్వర్యంలో తులతూగాలంటే నీతినియమాలతో ప్రవర్తించాలనీ, అందుకు ఉదాహరణ ప్రహ్లాదుడేనని చెబుతాడు.  ప్రహ్లాదుడు రాక్షసుల మధ్య జన్మించినప్పటికీ, అతడు నడిచిన బాట నైతిక ఋజువర్తనతో కూడినదే. ప్రహ్లాదుని ఋజువర్తనం ఇంద్రుని ఉదంతంతో తెలుస్తోంది.

ఒకసారి విషయవాంఛలతో విసిగిపోయిన ఇంద్రుడు, తన గురువు బృహస్పతిని కలిసి, తను కోల్పోయిన సంతోషాన్ని ఏవిధంగా తిరిగి తెచ్చుకోవాలో చెప్పమంటాడు. ఇంద్రుని మాటలను విన్న దేవగురువు విజ్ఞానమే అన్ని విధాలైన సంతోషాలకు మూలమనీ, దానిని తెచ్చుకునేందుకు ప్రయత్నించమని చెబుతాడు. ఇంద్రుని మనసులో మరో సందేహం. విజ్ఞానం కంటే గొప్పదైన విషయము ఏమైనా ఉందా అని, అదే విషయాన్ని బృహస్పతిని అడిగితే, ఆ సంగతిని తెలుసుకోవాలంటే రాక్షసగురువు శుక్రాచార్యుని కలుసుకోమంటాడు.

వెంటనే ఇంద్రుడు శుక్రుని దగ్గరకెళ్ళి తన సందేహాన్ని వెలిబుచ్చగా, అందుకు తగిన సమాధానం చెప్పగలవాడు ప్రహ్లాదుడేనని శుక్రుడు చెబుతాడు. ప్రహ్లాదుని దగ్గరకెళ్ళిన ఇంద్రుడు సంతోషానికైన అసలు మూలకారణం ఏమిటిని ప్రశ్నించగానే, తనిప్పుడు పరిపాలనలో నిమగ్నమై ఉండటంవల్ల సమాధానం చెప్పే తీరకలే దన్న ప్రహ్లాదుడు, తనను క్షమించమంటాడు. అయినా పట్టువదలని ఇంద్రుడు, ఏదో ఒకరోజు వీలుచిక్కినప్పుడు, ఆ రహస్యాన్ని వివరించమని, అప్పటి వరకు తాను అక్కడే ఉంటానంటూ ప్రహ్లాదునికి సేవలు చేస్తూ గడుపుతుంటాడు. అలా కొన్నాళ్ళు గడిచిన పిదప, ఇంద్రుని శ్రద్ధను మెచ్చిన ప్రహ్లాదుడు ఇలా సమాధానం చెప్పాడు.

"రాజా! నా స్థాయిని తలచుకుని నేను ఏనాడూ గర్వపడలేదు. సాధుజనుల సేవకునిగా ఉంటూ, గురువులు, పెద్దలపట్ల గౌరవభావాన్ని కలిగివుంటాను. విపరీతమైన కోరికలతో గతి తప్పను. సంతోషానికి ఇదే కచ్చితమైన మార్గం". ప్రహ్లాదుని సమాధానం ఇంద్రుని సంతోషపరుస్తుంది. ఇంద్రుని భక్తిని మెచ్చిన ప్రహ్లాదుడు ఏదైనా వరం కోరుకొమ్మంటాడు. వెంటనే కపటి ఇంద్రుడు తనకు నైతిక ఋజువర్తనను అనుగ్రహించమని అభ్యర్థిస్తాడు. 'సరే' నని ఒప్పుకోగానే ప్రహ్లాదుడు నుంచి ఓ జ్వాల బయటకు వస్తుంది.

"నేను నీలోని నీతివంతమైన నడవడిని, నువ్వు నన్ను వెలికి తీసినందువల్ల ఇక పై నీ శిష్యునిలో నివశిస్తానని చెప్పి, ఇంద్రునిలోకి ప్రవేశిస్తుంది. అనంతరం ప్రహ్లాదునిలో నుంచి బయల్దేరిన మరోజ్వాల, తాను అతనిలోని ధర్మశీలతనని, నైతిక సౌశీల్యం లేకుండా ఉండజాలనని ఇంద్రుని శరీరంలో ప్రవేశిస్తుంది. అనంతరం బయటపడిన సత్యం, తాను నిజాన్ని అని, ధర్మబద్ధతతో కలిసి ఉంటానని చెప్పి వెళ్ళిపోతుంది. తదనంతరం వెలువడిన మరోజ్వాల తాను అధికారాన్ని అని, తాను నిజం వెంటే ఉంటానని ఇంద్రునిలో ఐక్యమవుతుంది.

చివరగా ధవళకాంతులతో మెరిసిపోతోన్న ఓ దేవత బయటకొచ్చి, తనను లక్ష్మి అంటారనీ, సంపదలకు దేవతనని, దీర్ఘకాలంనీ అతని వెంటే ఉన్నానని, ప్రస్తుతం తనను వదలిపెట్టడానికి ప్రహ్లాదుడు సిద్ధపడినందున తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్ళిపోవాల్సి వస్తోందని చెప్పి బయటపడుతుంది. ఈ విధంగా ధర్మ ప్రవర్తన, నిజం, అధికారం,నైతికబద్ధ ప్రవర్తన ఉన్నచోట లక్ష్మీదేవికొలువై ఉంటుందని అర్థమవుతోంది.

లక్ష్మీదేవి చల్లనిచూపుల కోసం భక్తులు ఎదురు చూస్తుంటారు. తమ ఇళ్లను పావనం చేయాలని ముకుళిత హస్తాలతో ప్రార్థిస్తుంటారు. ఆ తల్లి భక్త జనప్రియ. తనను పూజించిన భక్తులను తప్పక కరుణిస్తుంది.

## శ్రీ మహాలక్ష్మి సాధన - 1

శాస్త్రాలలో "ధర్మార్థ, కామ, మోక్షాణాం పురుషార్థ చతుష్టయం".... అని మానవుని ఉన్నతిని కోరి నాలుగు రకాల పురుషార్థములను చెప్పారు. వాటిలో మొదటిది ధర్మం, రెండవది అర్థం, మూడవది కామం (కోరికలు, సంతానం), ఈ మూడూ కలిస్తే.. అప్పుడు నాలుగవదైనమోక్ష ప్రాప్తికి అవి సాధనాలు.

జీవితంలో ధర్మానికి ప్రధమ స్థానం ఇవ్వాలని, దానికి పెద్ద పీట వేయాలని, ధర్మ నియమాలను పాటించాలని, దైవం పట్ల, గురువుల పట్ల, గౌరవం, శ్రద్ధ వుండాలని మనకు శాస్త్రములు చెబుతున్నాయి. ధర్మాన్ని పాటిస్తూ లక్ష్మి సాధన ప్రాప్తి ఎలా పొందగలమో ఇప్పుడు మనము తెలుసుకొందాము.

ధర్మము నుండే సంపద లభిస్తుంది. కానీ దానికి తోడూ సంపద కోసం ఈ పరుగుల జీవితములో, పోటీ ప్రపంచములో వ్యాపారం లేదా ఇతర పనుల ద్వారా ధనమును సంపాదించడానికి కొన్ని విశేష సాధనాలు, ప్రక్రియలు మనకు తంత్ర శాస్త్రములలో, వేదములలో, పురాణములలో చెప్పబడినవి.

దేవతలలో శ్రేష్టుడైన విష్ణు భగవానుని భార్యగా లక్ష్మి దేవికి స్థానం. శాస్త్రాలు ఆమె గొప్పతనాన్ని, మహత్యాన్ని చాటి చెప్పినాయి. లక్ష్మి యొక్క ఉపాసన మన జీవితాలలో ఎంతో ఆవశ్యకమైన ఉపాసన అనేది స్పష్టమైన మాట. అయితే ఇతరులను మోసగించి, అనైతిక మార్గముల ద్వారా ధనాన్ని సంపాదించ కూడదు. గౌరవముగా శాస్త్ర నియమాలకు లోబడి, ధర్మ మార్గములో శ్రమించి ధనాన్ని సంపాదించాలి. ధనవంతుడు లక్షాధికారి కావడం నేరము కాదు, అధర్మం కాదు. దారిద్ర్యాన్ని పారద్రోలడమే శ్రీ లక్ష్మీ ఉపాసన.

వేద సమ్మతమైన, శాస్త్ర సమ్మతమైన మార్గములలో శ్రీ లక్ష్మీ సాధన చేసి, శ్రీ మహా లక్ష్మి అనుగ్రహము పొందడము ఎలా అనేది ఈ శీర్షిక ముఖ్య ఉద్దేశ్యము. మన జీవితాలను సుఖమయం చేసుకోవడం ఎలాగ? శ్రీ మహాలక్ష్మి కటాక్షం పొందడం ఎలాగ? మన దురదఅష్టాన్ని ఎలా తొలగించుకోవాలి? దారిద్ర్యాన్ని మార్చి శ్రీ సంపన్నులు కావడానికి మార్గం ఎలా? వీటన్నింటికీ ఒకే ఒక సమాధానం 'సాధన'. సాధన మన భాగ్యంలో మార్పు తెస్తుంది. అనుష్టానం వలన ఇది మనము సాధించ వచ్చును. అమ్మ యొక్క కృపను సులభంగా పొంద వచ్చును. మన జాతక చక్రం మారి పోతుంది. నిశ్చితమైన సాధన ద్వారా ఇది సాధించ వచ్చును. మన తల వ్రాతలు మార్చు కోవచ్చును. అమ్మ మీద నమ్మకం వుండాలి. ధార్మిక మైన కోరికలతో, శుద్ధ సాత్విక రూపములో శ్రీ లక్ష్మీ సాధన, మంత్ర సాధన చేస్తే తప్పక మీ కోరిక నెరవేరుతుంది, మీ దారిద్ర్యము తొలిగి మీరు నిస్సంకోచముగా ధనవంతులు అవుతారు.

ధన ప్రాప్తికి ఆటంకాలుగా వున్న భాధలు దూరమౌతాయ్. ఉన్నతమైన ఉద్యోగము లభిస్తుంది, అనుకూలత ఏర్పడుతుంది, ప్రమోషన్లు లభిస్తాయి, అధికారుల వలన ఇబ్బందులు తొలగిపోతాయి, మానసిక ఆందోళన తొలగి పోతుంది, వ్యాపారములో సానుకూలత ఏర్పడుతుంది, లాభాలు సమకూరును, నష్టాలు తొలగి పోవును, చింతలు తొలగి, ప్రశాంత ఏర్పడును, ఇంటిలోని సమస్యలు తొలగి పోవును, ఆర్థిక ఇబ్బందులు తొలగి పోవును. సంతానము కలుగును. జీవితములోని అన్ని సమస్యలు తొలగి పోవును, సుఖ సంతోషములు కలుగును.

1. వరలక్ష్మీ వ్రతం :- శ్రావణ మాసములో ప్రతి మంగళవారము కానీ, శుక్రవారము కానీ వ్రత కల్పములో చెప్పిన ప్రకారము కలశం పెట్టి, శ్రీ మహాలక్ష్మికి షోడశోపచార పూజలు చేసి, అష్టోత్తరం చేసి, మహా నివేదన చేసి ఈ క్రింది మంత్రములలో ఏదైనా ఒకటి ద్వారా సాధన చేసి అమ్మ కృపకు పాత్రులు కండి. దీక్షా కాలములో నియములతో కూడిన నిష్ఠ అవసరము. నాలుగు శుక్ర వారములు 40 రోజులు ఒక మండలము శ్రద్ధతో చేస్తే అమ్మ కరుణ తప్పక అందరికీ కలుగును.

# శ్రీ మహాలక్ష్మి సాధన - 2

1. కనకధారాస్తవము రోజుకు తొమ్మిది సార్లు వంతున 40 రోజులు శ్రద్ధతో, బ్రహ్మచర్యము, భూశయనము, ఏక భుక్తము, నియమములతో చేయ వలెను.

2. ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం ఓం మహా లక్ష్మైనమః

ఈ మంత్రమును 40 రోజుల లోపున లక్షా పాతిక వేలు శ్రద్ధతో నియమ నిష్టలతో జపించ వలెను.

3. ఓం దుర్గే స్మఋతా హరసి భీతి మశేష జంతోః స్వస్థైః స్మృతా మతి మతీవ శుభాం దదాసి

దారిద్ర్య దుఃఖ భయ హారిణి కా త్వదన్యా సర్వోపకార కరణాయ సదార్ద్ర చిత్తా!

ఓం సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్ధ సాధకే శరణ్యే త్ర్యంబకే గౌరీ నారాయణి నమోస్తుతే

రోజుకు వెయ్యి చొప్పున 40 రోజులు శ్రద్ధతో నియమ నిష్టలతో జపించ వలెను.

4 వ మంత్రము :- శ్రీసూక్తము

21 రోజులు శ్రద్ధతో నియమ నిష్టలతో, శ్రీ సూక్తముతో లక్ష్మీ యంత్రమును గానీ, లేక శ్రీ మహాలక్ష్మి వెండి విగ్రహమునకు గానీ రోజూ పంచామృతముతో, ఆవు పాలతో అభిషేకము చేసి, ధూప, దీప, నైవేధ్యములతో, అష్టోత్తర నామములతో అర్చించి, పూజించి, రోజూ 108 సార్లు శ్రీ సూక్త పారాయణ జపము శ్రద్ధతో చేయ వలెను. నియమములు:- బ్రహ్మచర్యము, భూశయనము, ఏక భుక్తము.

5 వ మంత్రము :- ఓం హ్రీం దారిద్ర్య దుఃఖ దహన మహా దేవాయనమః

ఈ మంత్రాన్ని లక్షా పాతిక వేలు జపము చేయవలెను. ఈ ప్రయోగాన్ని సోమవారం నాడు ప్రారంభించి, ఒక పళ్ళెములో బాణ లింగమును (నర్మదేశ్వర శివ లింగము) ప్రతిష్టించి, అభిషేకము చేసి, శివ అష్టోత్తర నామములతో అర్చించి బిల్వ పత్రములతో పూజించి, పై మంత్రమును రుద్రాక్ష మాలతో, రోజుకు ఐదు వేలు చొప్పున లక్షా పాతిక వేలు జపము చేయవలెను. ఇలా చేయుట వలన జన్మ జన్మల దారిద్ర్యము కూడా నశించును. నియమములు:- బ్రహ్మచర్యము, భూశయనము, ఏక భుక్తము.

6 వ మంత్రము :- ఓం పద్మావతీ పద్మ నేత్రే, లక్ష్మీ దాయినీ, సర్వ కార్యసిద్ధి కరి కరి, ఓం హ్రీం శ్రీం పద్మావత్యై నమః

ఈ మంత్రమును రాత్రి పూట సంధ్యా దీపము వెలిగించి, ఉత్తర ముఖము వైపు, తెల్లని నూలు వస్త్రం పై కూర్చొని, రోజుకు 11000 చొప్పున లక్షా పాతిక వేలు జపము చేయవలెను. శుక్ర వారము గానీ, బుధ వారము గానీ ప్రారంభించి తెల్లని వస్త్రము పై శ్రీ యంత్రమును స్థాపించి, కుంకుమ పువ్వుతో పూజించి, ధూప, దీప, నైవేధ్యములతో, అష్టోత్తర నామములతో అర్చించి, జపము పూర్తి అయిన తరువాత ఒక కన్యకు భోజనము పెట్టి, వస్త్రములు పెట్టి పూజించ వలెను. దీనివలన ఆర్ధిక ఉన్నతి చాలా త్వరగా కనిపించును. నియమములు:- బ్రహ్మచర్యము, భూశయనము, ఏక భుక్తము.

# శ్రీ మహాలక్ష్మి సాధన - 3

వేదముల యందు ఈ సృష్టి ఏర్పడినది. కేవలం జననీ జనకుల కలయక వలననే ఈ సృష్టి ఏర్పడినది అని మనకు తెలుసు. మరి ఆ స్త్రీ, పురుషులు ఎవరు? వారే ప్రకృతి పురుషుడు. ఒకటిగా వున్న పర బ్రహ్మం రెండుగా అయినది. అదే ప్రకృతి-పురుషుడు. ఆది శక్తి, ఆది పురుషుడు. మరలా ఆది శక్తి మూడు శక్తులుగా సరస్వతి, లక్ష్మి, మహాకాళిగా ఆవిర్భవించినవి. పురుషుడు మూడు (త్రి) మూర్తులుగా అభివ్యక్త మయినాడు.

పురుషుని గూర్చి వివరణ ఇస్తూ వేదము మనకు పురుష సూక్తము రూపములో ఆ విరాట్ పురుషున్ని వర్ణిస్తూ అందించినది. తండ్రి పురుషుడు అయినట్లే ప్రకృతి మాత అమ్మ అయినది. ఇలా పురుషుడు, ప్రకృతి మనకు తల్లిదండ్రులు అయి ఈ సృష్టిని ప్రారంభించినారు.

మానవుని శరీరం "పదార్థముతో" ఏర్పడినది, దానిలో ఉన్న ఆత్మ పరమాత్ముని అనగా పురుషుని అంశగా శరీరములో ఆవహించి వున్నది. శరీరం ప్రకృతి, పంచ భూతములతో ఏర్పడినది. ప్రకృతి, పురుషుల కలయక అనగా శరీరం మరియు ఆత్మ లు ఏకం అవ్వటం కారణముగా మానవునికి ఈ జీవితం ఏర్పడినది. ఆత్మ లేని శరీరమునకు జీవితము లేదు. మరి ఈ ఆత్మ ఎక్కడిది? ఆత్మ పురుషుని అంశగా మన శరీరములోకి ప్రవేశిస్తుంది. అనగా ఆత్మ శాశ్వతం, శరీరం అశాశ్వతం.

వేదములలో స్త్రీని ప్రకృతికి చిహ్నముగా తెలిపినారు. ఇందువలన స్త్రీలలో రుతుకాలములో అండము పుట్టి, 28 రోజులు పెరిగి, పురుషునితో కలయక జరగని యెడల నశించు చున్నది, నశించే అండము ప్రకృతికి చిహ్నము. కావుననే ప్రకృతిని స్త్రీ స్వరూపముగా వేదములు చెప్పినాయి. ఏ అండము అయితే 28 రోజులలో నశించి పోవుచున్నదో, ఆ నశించు అండము 29 రోజులు దాటి జీవించి ఉండలేదు, అలా జీవించి ఉండుటకు జీవం ఇచ్చేది పురుష బీజం, ఇదే అక్షర తత్వమున పురుషుడు. అనగా అండము పురుష తత్వముతో కలిసి పిండముగా మారుచున్నది. ఈ పిండము విశ్వము యొక్క ఆకృతిని పోలి స్త్రీ గర్భములో వృద్ధి అయి 9 నెలలు అనంతరము జన్మ తీసుకొంటున్నది. తొమ్మిది నెలలు మోసే తల్లి ప్రకృతి తత్వము గనుక ఆ తల్లికి నవరాత్రులు, నవ రాత్రి పూజ సంకేతముగా చెప్పబడినది.

పుట్టుకే లేని నారాయణుడు ప్రకృతి మాత అయిన జగన్మాతతో కలియుట వలననే నారాయణుడు కూడా శ్రీమన్నారాయణుడు అయివున్నాడు. అనగా పురుషుడు కూడా జగన్మాత వలననే శ్రీమంతుడు అగుచున్నాడు. కావున వేదము జగన్మాత అయిన ఈ శ్రీ నే శ్రీదేవిగా శ్రీసూక్తం ద్వారా స్తుతించినది. ప్రకృతి అయిన జగన్మాత శ్రీ లక్ష్మీ దేవిని 108 నామములతో స్తుతించుతూ బ్రహ్మ పురాణములో శ్రీ లక్ష్మీ సహస్రనామ స్తోత్రం చెప్పబడినది.

కావున శ్రీమహాలక్ష్మియే మూల ప్రకృతి అని, అందుకే ఆమె మొదటి నామం 'ప్రకృతిం ' అని ప్రారంభించ బడినది. ఐశ్వర్యములను, మోక్షములను ఇచ్చేడి శ్రీ మహాలక్ష్మిని కొలుచుటకై బ్రహ్మ

పురాణంలో శ్రీ లక్ష్మీ సహస్ర నామములను వేదవ్యాస మహర్షి అందించినారు. ఆయన అందించిన వివరణ వలెనే శ్రీ మహా లక్ష్మియే మూల ప్రకృతి అని మానవాళికి తెలుపబడినది. ఆ మూల ప్రకృతి అయిన శ్రీ మహాలక్ష్మిని సహస్ర నామాలతో పూజించిన ఆ తల్లి సంతసించి మన కోర్కెలను తీర్చును. వేదవ్యాస మహర్షి శ్రీలక్ష్మి దేవిని "నిత్యానపాయిని" గా తెలిపినాడు. అనగా అన్ని సమయముల యందు శ్రీమన్నారాయణుని విడవకుండా ఉండునది అని అర్ధము. ప్రకృతి మూడు కోణములు, పురుషుడు మూడు కోణములు, రెండు త్రిభుజములు కలిసి ఆరు కోణములతో ఏర్పడిన షట్కోణ యంత్రమే శ్రీ లక్ష్మీ యంత్రము. .

## శ్రీ మహాలక్ష్మి సాధన - 4

శ్రీ మహా లక్ష్మీ దేవిని వివిధ రీతులలో పూజించే సాంప్రదాయములు లోకములో గలవు. ఎవరి కోరికలను బట్టి వారు వివిధ నామములతో ఆ మహాదేవిని కొలవవచ్చును. అధికారమును కోరేడి వారు శ్రీ మహా లక్ష్మిని సామ్రాజ్యలక్ష్మీ దేవిగా, ఓం శ్రీం రాజమాతంగ్యై నమః ...అని ఉపాసించ వలెను. ఐశ్వర్యమును కోరేడి వారు శ్రీ మహాలక్ష్మిని కుబేర మంత్ర సహితముగా పూజించ వలెను. గో సంపద కోరేడి వారు గో శాల యందు కూర్చొని లక్ష్మీ స్తోత్రం చేయ వలెను.

బ్రహ్మ పురాణంలో భగవానుడైన విష్ణు మూర్తి స్వయముగా శ్రీ లక్ష్మి సహస్రనామము గూర్చి బ్రహ్మకు ఉపదేశించినాడని తెలుప బడుతోంది. పూర్వం బ్రహ్మ దేవుడు కృతయుగంలో లోకసృష్టి జరిపినాడు, కాని తన అనంత సృష్టి వలన మానవాళికి కావలసిన ఆహారము ఏ విధముగా సమకూర్చ వలెను అని ఆలోచనలో పడెను.

ప్రజలందరూ సుఖముగా జీవించుటకు, సర్వ సంపదలు పొందుటకు, దారిద్ర్యము పారద్రోలుటకు ఏమిటి ఉపాయము అని సాక్షాత్ శ్రీ విష్ణుమూర్తిని ప్రార్ధించుట కొరకై గొప్ప తపము ఆచరించెను. అంతట లక్ష్మీనారాయణుడు సంతసించి బ్రహ్మ దేవునికి సాక్షాత్కారించెను. దారిద్ర్య నాశనమునకు నివారణోపాయములు తెలుపమని వేడుకొనగా ఆ శేషశాయి ప్రసన్నుడై, శ్రీ మహాలక్ష్మి దేవి యొక్క సహస్ర నామములను బ్రహ్మకు ఉపదేశించెను. ఈ పారాయణ చాలా అత్యుత్తమైనది. అన్ని జీవుల యందు వున్న ప్రాణ శక్తియే ఈ మహా లక్ష్మి. ధనాశతో జీవుని బంధించు కర్మ స్వరూపిణి మాత్రమె కాకుండా మోక్షమును ప్రసాదించే మోక్ష లక్ష్మి కూడా ఈమెయే అయినది.. జీవుడు చతుర్విధ పురుషార్ధములలో ముందుగా ధర్మము సాధన చేసి అనంతరము అర్ధము (ధనము) పొందవలెనని ఆశించితే ఆ శ్రీదేవి ముందు జీవుని సమస్త కోరికలను తీర్చి అనంతరము మోక్షమును ప్రసాదించును.

**శ్రీ మహాలక్ష్మీ ధ్యానము చేయు విధానము:-** శ్రీ మహాలక్ష్మీ దేవి పద్మాసనస్థురాలిగాను శ్రీ లక్ష్మీ దేవి యంత్రమున లేదా పద్మమున ఆసీనురాలై ఉన్న పటమును గానీ, విగ్రహమును కానీ స్థాపించవలెను. ఆ దేవికి ఇరుప్రక్కల రెండు తెల్ల ఏనుగులు అమృత కలశములతో అభిషేకము జరుపుతున్నట్లుగా ఉండవలెను. ఇంకా ఆ మహాదేవి కామధేనువు, కల్పవఅక్షము, చింతామణి, ఐరావతము, శంఖనిధి, పద్మనిధి, మొదలైన నవ నిధులతో సేవించ బడుతున్నట్లు ఉండవలెను. తెల్లని చత్రము, రెండు

చామరములచే మహారాజోపచారం పొందుచున్నట్లు ఉంటూ, రెండు హస్తముల యందు రెండు పద్మములు ధరిస్తూ వరద, అభయ ముద్రలతో సర్వ రత్నాభరణ భూషితయై ఐశ్వర్యమును సిద్ధింపజేయు మాతృమూర్తిగా మహాలక్ష్మిని ధ్యానించవలయును.

శ్రీ మహావిష్ణువు యొక్క హృదయ పీఠము నందు ఉండే అనుగ్రహ మూర్తిగా రూపుకట్టి సాక్షాత్కరించిన మూర్తియే శ్రీ మహాలక్ష్మి. కావున మహా లక్ష్మీ అనుగ్రహము కొరకు శ్రీ మహావిష్ణువు యొక్క హృదయ పీఠమును అలంకరించిన ఆ మహా తల్లిని కొలవవలయును. ఈ దేవిని కొలుచుటకు అనుకూలమైన దినములు, విశేష ఫలితములు నొసంగే అనువైన పర్వదినములు శరన్నవరాత్రములు మరియు శ్రావణ మాసము. శ్రావణ మాసము రెండవ శుక్రవారము అమ్మకు అత్యంత పవిత్రమైన, ఆరాధ్యమైన రోజు. కార్తీక శుక్ల పంచమి నుంచి కార్తీక పున్నమి వరకు గల పర్వ దినములు శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన రోజులు.

## మూల మంత్రములు - వేద మంత్రములు

గమనిక:- మంత్రములను గురువుల ద్వారా ఉపదేశము పొంది, శ్రద్ధతో ఉపాసన చేయ వలెను.

శ్రీం ... మహాలక్ష్మీ బీజము , హ్రీం ... మాయా బీజము. ఈం.... శక్తి బీజము. క్లీం ... మన్మధ బీజము, క్రీం... కాళీ బీజము, ఐం... వాగ్బీజము.

1. ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం ఓం మహా లక్ష్మైనమః
2. ఓం శ్రీం మహా లక్ష్మైనమః
3. ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి మహాలక్ష్మి ఏహ్యేహి, సర్వ సౌభాగ్యం మే దేహి స్వాహా
4. ఓం ఐం శ్రీం హ్రీం క్లీం లక్ష్మీ నారాయణాయ నమః
5. ఓం శ్రీం శ్రియై నమః
6. ఓం నమః కమల వాసిన్యై స్వాహా
7. ఓం శ్రీం హ్రీం క్లీం ఐం కమల వాసిన్యై స్వాహా. (దేవీ భాగవతము)

## అష్ట లక్ష్ములు

లక్ష్మీ దేవి వివిధ రూపాలలో అష్టలక్ష్ములు ప్రసిద్ధం. వారు ఆదిలక్ష్మి, ధైర్య లక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతాన లక్ష్మి, విజయ లక్ష్మి, విద్యాలక్ష్మి, ధన లక్ష్మీ. ఒక్కొక్క రూపంలో ఒక్కొక్క ఫలితాన్ని ఇస్తుందని భక్తుల విశ్వాసం.

### మన లక్ష్మీదేవి – ఇండోనేషియాలో దేవిశ్రీ

మన దేశంలో లక్ష్మీదేవికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. ఆరోగ్యం దగ్గర నుంచి ఐశ్వర్యం దాకా అన్నీ ఆ లక్ష్మీదేవి కటాక్షమే అని మనవారు నమ్ముతారు. హిందూమత ప్రభావంతో

ఇతర దేశాలలో కూడా లక్ష్మీదేవిని పోలిన దేవతను పూజించడం కనిపిస్తుంది. నేపాల్, టిబెట్‌లలో వసుంధర పేరుతో లక్ష్మీదేవిని కొలుచుకుంటే... ఇండోనేషియాలో దేవిశ్రీ పేరుతో ఆమెను ఆరాధిస్తారు.

## దేవిశ్రీ గురించి మరికొన్ని విశేషాలు...

ఇప్పుడంటే సంపదని బంగారంగాను, డబ్బుగాను గుర్తిస్తున్నారు. కానీ ఒకప్పుడు సంపద అంటే ధాన్యమే! ధాన్యం సమఅద్ధిగా పండితేనే, రాజ్యాలు సుభిక్షంగా ఉండేవి. అదనంగా ఉన్న ధాన్యాన్ని ఎగుమతి చేసి సంపదలు పొందేవారు. అలా నిండైన ధాన్యపురాశులతో రాజ్యం తులతూగాలంటే, అమ్మవారి అనుగ్రహం ఉండాలని నమ్మేవారు ఇండోనేషియా ప్రజలు. ఆ అమ్మవారి పేరే దేవిశ్రీ, దేవిశ్రీ ఆవిర్భావం వెనుక రెండు కథలు ప్రముఖంగా వినిపిస్తాయి.

### మొదటి కథ ప్రకారం –

ఒకప్పుడు ఈ భూమ్మీద చెరుకుపంట మాత్రమే ఉండేదట. దాంతో ప్రజల ఆకలి తీరేదే కాదు. ఈ సమస్యకు పరిష్కారం చూపమంటూ జనం ఆ విష్ణుమూర్తిని వేడుకున్నారు. అంతట విష్ణుమూర్తి, భూదేవిని వివాహం చేసుకున్నాడు. విష్ణువు స్థితికారకుడు, భూదేవి సాఫల్యానికి సూచన. ఈ ఇరువురి వివాహంతో ధాన్యం ఉద్భవించిందని నమ్మకం.

### రెండో గాథ ప్రకారం –

లక్ష్మీదేవి ఒక నాగదేవత కన్నీటి నుంచి ఉద్భవించింది. ఆమెను అంతా అల్లారుముద్దుగా పెంచుకోసాగారు. యవ్వనంలోకి అడుగుపెట్టిన ఆమెను చూసి సాక్షాత్తు ఆ విష్ణుమూర్తే మోహించాడు. కానీ దేవతలకు విష్ణుమూర్తి ఆమెను వివాహం చేసుకోవడం ఇష్టం లేదు. అందుకని ఆమెకు విషాన్ని ఇచ్చారు. అయినా కూడా ఆ తల్లి ఈ లోకానికి వరాలనే ఒసగాలని అనుకొంది. ఆమె దేహం నుంచి రకరకాల ఫలపుష్పాలు ఉన్న మొక్కలు ఉద్భవించాయి. వాటితో పాటుగా ధాన్యపు మొక్కలు కూడా ఉద్భవించాయి. అలా ఈ లోకంలోని ఆకలిని తీర్చేందుకు లక్ష్మీదేవి ఇప్పటికీ ధాన్యం రూపంలో ఉందని భావిస్తారు.

ఇండోనేషియా ముస్లింలు అధికంగా ఉండే దేశం. కానీ ఇప్పటికీ అక్కడ ఈ దేవిశ్రీ ఆరాధన విస్తృతంగా కనిపిస్తుంది. పొలాలలో ఆమెకు చిన్నపాటి గుడిలాంటి నిర్మాణాలను ఏర్పాటుచేసుకుంటారు. ఈ గుడిలో అమ్మవారి ప్రతిమను తయారుచేసి, ఆమె చేతుల్లో ధాన్యం కోసే కొడవలిని ఉంచుతారు. పొలం గట్ల మీద కూడా కొబ్బరి ఆకులతో దేవిశ్రీని రూపొందించి ఆరాధిస్తుంటారు. ఆమెను పూజించిన తర్వాత కానీ కోతలను కానీ, నాట్లను కానీ మొదలుపెట్టరు. ఆమె ఆశీస్సులు లభించాలని పాటలు పాడుతూ తమ పొలం పనులను సాగిస్తారు.

ఇండోనేషియా వాసుల దేవిశ్రీ మన లక్ష్మీదేవే అని నమ్మడానికి చాలా కారణాలే కనిపిస్తాయి. లక్ష్మీదేవిలాగే ఈమెకు కూడా శుక్రవారాలు ప్రీతికరం అని అక్కడి ప్రజల నమ్మకం. పైగా ఆమె ఆకుపచ్చ,

పసుపు లేదా తెలుపు బట్టలు ఇష్టం అని విశ్వసిస్తారు. చెప్పుకొంటూ పోతే వారి దేవిశ్రీనే మన లక్ష్మీదేవి అనడంలో ఏ సందేహం లేదు. అయినా పేర్లు వేరు కావచ్చు కానీ అమ్మ ఎవరికైనా అమ్మే కదా!

### వీటిని పూజిస్తే లక్ష్మీదేవి అనుగ్రహం లభిస్తుంది

వ్యక్తిగతంగా మనకి డబ్బు పట్ల వ్యామోమం లేకపోవచ్చు. విలాసంగా జీవించాలన్న ఆశ లేకపోవచ్చు. కానీ ఈ లోకంలో జీవించాలంటే... పొద్దున లేచిన దగ్గర నుంచీ డబ్బుతోనే పని. మరి ఆ డబ్బుకి లోటు లేకుండా ఉండాలంటే లక్ష్మీదేవి అనుగ్రహం ఉండాల్సిందే! అందుకోసం కొన్ని మార్గాలను సూచిస్తున్నారు పెద్దలు. మీరూ ప్రయత్నించి చూడండి...

### శ్రీఫలం

పేరులోనే 'శ్రీ' ఉన్న ఈ చిన్న కొబ్బరికాయని లఘునారికేళం అని కూడా అంటారు. లక్ష్మీదేవి నీటిలోనూ, ఫలాలలోనూ ఉంటుంది కాబట్టి... ఈ శ్రీఫలాన్ని లక్ష్మీదేవికి ప్రతిరూపంగా భావిస్తూ ఉంటారు. పైగా దీన్ని నిరంతరాయంగా పూజగదిలో ఉంచుకునేందుకు కూడా వీలు ఉంటుంది కదా! ఏల్నాటిశనితో బాధపడుతున్న వారూ, వ్యాపారంలో లాభాలను కోరుకునేవారు శ్రీఫలాన్ని పూజగదిలో కానీ, వ్యాపార స్థలంలో కానీ ఉంచితే ఎనలేని విజయాలు సొంతమవుతాయంటారు.

### శ్రీసూక్తం

అమ్మవారిని స్తుతిస్తూ సాగే శ్రీ సూక్తం ఈనాటిది కాదు. వీటి మూలాలు ఋగ్వేదంలోనే ఉన్నాయి. శ్రీసూక్తాన్ని పఠించడం వల్ల అమ్మవారు తప్పకుండా ప్రసన్నులవుతారన్నది పెద్దల మాట. అయితే ఇవి వేదమంత్రాలు కాబట్టి, వీటిని ఎవరి దగ్గరన్నా స్వరసహితంగా నేర్చుకుంటే మంచిది. అలా కుదరని పక్షంలో ఈ సూక్తం ఇంట్లో అప్పుడప్పుడూ మోగుతుండేలా చూసినా శుభప్రదమే!

### శ్రీచక్రం

తంత్రవిద్యలో శ్రీచక్రం/ శ్రీయంత్రానికి ఉన్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. తొమ్మిది త్రిభుజాలతో రూపొందించే ఈ చక్రం శివశక్తుల కలయికకూ, నవనాడులకూ చిహ్నమని చెబుతారు. అంతేకాదు ఈ త్రిభుజాలతో ఏర్పడిన ప్రతి భాగానికీ ఒకో మహత్తు ఉందని అంటారు. ఈ శ్రీచక్రంలోని ఆకారాన్ని పిరమిడ్ రూపంలో నిర్మిస్తే దానినే 'మేరు ప్రస్తారం' అంటారు. ఈ మేరు ప్రస్తారాన్ని కానీ, శ్రీయంత్రాన్ని కానీ పూజగదిలో ఉంచితే అమ్మవారి ఆశీస్సులు తప్పక లభిస్తాయని నమ్మకం.

### తామరపూలు

లక్ష్మీదేవి సముద్రమధనంలో ఆవిర్భవించిందని కదా పురాణాలు చెబుతున్నాయి! అందుకనే ఆమెను నీటికి సంబంధించిన శంఖం, గవ్వలు, తామరగింజలతో పూజిస్తే మంచిదని అంటారు. ఈ విషయంలో అంతగా స్పష్టత లేకపోయినప్పటికీ, లక్ష్మీదేవిని తామరపూలతో పూజిస్తే విశేషమైన ఫలితం లభిస్తుందన్నది పండితుల మాట. తామరపూలను నేతిలో ముంచి హోమంలో వేసినా, లక్ష్మీదేవి విగ్రహాన్ని తామరపూలతో పూజించినా శుభప్రదమే!

నేతిదీపాలు

చీకటిని అజ్ఞానానికీ, దారిద్ర్యానికీ, నిరాశకీ చిహ్నంగా భావిస్తారు. అలాంటి చీకటిని పారద్రోలే సాధనం దీపం. ఇక నేతితో చేసిన దీపం పాడిపంటలు సమృద్ధిగా కావాలన్న కోరికను సూచిస్తాయి. పాల నుంచి వెన్నను చిలికినట్లుగా, జీవితమనే మథనంలో తమకు విజయం చేకూరాలన్న కాంక్షను ప్రతిఫలిస్తాయి.

## శ్రీ మహాలక్ష్మీ కటాక్షం కోసం ఏం చేయాలి?

శ్రీ లక్ష్మీ కటాక్షం కోసం సూర్యోదయానికి ముందుగా లేచి ఇంటికి వెనుక వైపు గల తలుపును తీసిపెట్టాలి. వెనక గది తలుపులను తీశాకే ఇంటి సింహద్వార తలుపులు తెరవాలి. మంగళ, శుక్రవారాల్లో పంచముఖ దీపాలను వెలిగించాలి. ఇంటికి వచ్చే ముత్తైదువులకు పసుపు, కుంకుమ, తాగేందుకు నీరు తప్పకుండా ఇవ్వాలి. పసుపు కొమ్ములను ముత్తైదువులకు ఇవ్వడం ద్వారా పూర్వ జన్మల్లో చేసిన పాపాలు హరింపబడతాయని, కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని పురాణాల్లో వివరించబడింది. అలాగే పౌర్ణమి రోజున సాయంత్రం స్నానం చేసి సత్యనారాయణ స్వామిని తులసితో అర్చించి పాలతో చేసిన పాయసం, కలకండ, పండ్లతో నైవేద్యం సమర్పించాలి. ఈ పూజ అయిన తర్వాతే రాత్రి భోజనం తీసుకోవాలి.

వజ్రం, వెండి పాత్రలు లక్ష్మీ కటాక్షం గలవారికే లభిస్తాయి. ముఖ్యంగా వెండి సామాన్లు, వెండి పాత్రలను ఇతరులకు బహుమతిగా ఇవ్వకూడదు. ఇంట్లో వున్న వెండి పాత్రలను తన సంతానానికి కూడా ఇవ్వకూడదని పురోహితులు అంటున్నారు. అయితే అసత్యాలు పలికే వారి వద్ద, ఇతరుల మనస్సును గాయపరిచే వారివద్ద లక్ష్మీదేవి నివాసముండదు. ఇంట్లో వెంట్రుకలు గాలికి తిరగాడితే లక్ష్మీ కటాక్షం దక్కదు. బయటికి వెళ్ళి కాలును శుభ్రం చేసుకోకుండా ఇంటికి వచ్చే వాళ్ళ ఇంట లక్ష్మీదేవి నివాసముండదు. తల్లిదండ్రులను లెక్కచేయని వారింట, గోళ్లు కొరికేవారింట శ్రీలక్ష్మీదేవి నిలువదని పురోహితులు అంటున్నారు

## ధన త్రయోదశి - శ్రీ మహాలక్ష్మి జన్మదినం

దేవతలు, దానవులు అమృతం కోసం క్షీరసాగరం చిలుకుతున్న సమయంలో ఆ పాలసముద్రం నుంచి శ్రీ మహాలక్ష్మి జన్మించింది. అంతే కాదు. సంపదలను ప్రసాదించే కల్పవృక్షం, కామధేనువు, దేవవైద్యుడు ధన్వంతరి కూడా శ్రీ మహాలక్ష్మితో పాటే జన్మించారు. ఆ రోజు ఆశ్వయుజ కృష్ణ త్రయోదశి. ఎంత చదువు చదివినా.,, ఎన్ని తెలివితేటలు ఉన్నా., శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం లేకపోతే జీవితం శూన్యం. అందుకే.. సర్వ సంపద ప్రదాయిని అయిన శ్రీ మహాలక్ష్మి అనుగ్రహం కోసం సర్వ మానవాళి ఈ రోజున శ్రీమహాలక్ష్మిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజించి, ఆమె ఆశీసులు అందుకుంటారు. శ్రీమహాలక్ష్మి .., ధనానికి ప్రతిరూపం. అందుకే., ఆమె జన్మదినమైన ఈ ఆశ్వయుజ కృష్ణ త్రయోదశిని..'ధన త్రయోదశి' అన్నారు.

## ధనానికి అధిదేవత 'శ్రీమహాలక్ష్మి, ధనానికి అధినాయకుడు ఉత్తర దిక్పాలకుడైన 'కుబేరుడు'

అందుకే., ఈ ధనత్రయోదశి నాడు శ్రీమహాలక్ష్మితో పాటు కుబేరుని కూడా ఆరాధిస్తారు. సాధారణంగా., ఈ లక్ష్మీ పూజను., సాయం సమయంలో ప్రదోష వేళలో వృషభ లగ్నంలో చేస్తారు. సూర్యాస్తమయం అయిన తర్వాత సుమారు 90 నిముషాలు ఈ ప్రదోషకాలం ఉంటుంది. ఆశ్వయుజ మాసంలో వృషభలగ్నం రాత్రి సుమారు 7 గంటల నుంచి 9 గంటల వరకూ ఉంటుంది. కనుక ఈ సమయంలో శ్రీమహాలక్ష్మి పూజను చేసుకుంటే చాలా మంచిది. కొన్ని ప్రాంతాలలో శ్రీమహాలక్ష్మి, కుబేరులతో పాటు ధన్వంతరిని కూడా పూజిస్తారు. ఏది ఏమైనా ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించే ఈ ధనత్రయోదశి. శ్రీమహాలక్ష్మి జన్మ దినాన్ని భక్తులందరూ ఒక పండుగలా జరుపుకుంటారు.

### విదేశీయుల లక్ష్మీదేవి – వసుంధర

మన దేశంలో లక్ష్మీదేవిని వివిధ రూపాలలో కొలుచుకోవడం అందరికీ తెలిసిందే! వారివారి ఆకాంక్షలు, ఊహలకు అనుగుణంగా భక్తులు ఆ చల్లని తల్లిని తమకు తోచిన రీతిలో ఆరాధిస్తారు. కానీ కొందరు బౌద్ధులు సైతం లక్ష్మీదేవిని ఆరాధిస్తారని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. నేపాల్, టిబెట్ ప్రాంతాలలోని బౌద్ధులు వసుంధర పేరుతో కొలుచుకునే ఓ దేవత లక్ష్మీదేవికి ప్రతిరూపమే అనడంలో ఎలాంటి అనుమానమూ లేదు. ఆ వసుంధర గురించి మరికొన్ని వివరాలు...

### సుచంద్రుచి కథ

'వసుంధర ధారణి' అనే ఒక బౌద్ధ లిఖితం ప్రకారం సుచంద్ర అనే ఒక పేద బౌద్ధుడు ఉంటేవాడు. తన మీద ఆధారపడి ఉన్న కుటుంబాన్ని పోషించలేని సుచంద్రుడు ఒకనాడు బుద్ధుని చెంతకు చేరాడు. తన దారిద్ర్యాన్ని తీర్చమనీ... తన కుటుంబాన్నీ, దీనజనులనూ పోషించేందుకు వీలుగా తగినంత ధనాన్ని అనుగ్రహించమనీ వేడుకున్నాడు. దానికి బుద్ధుడు, వసుంధరను పూజించమని సుచంద్రునికి సలహా ఇచ్చాడట. ఆ సలహాను పాటించిన సుచంద్రుడు అచిరకాలంలోనే అపరధనవంతుడై, తన సంపదతో సమాజానికి ఉపయోగపడ్డాడు.

### బుద్ధుని నోట సంపద మాట?

కోరికలే అన్ని అనర్థాలకూ మూలం అని చెప్పిన బుద్ధుని నోట సంపద గురించిన మాట వినిపించడం నిజంగా చిత్రమే! కానీ సుచంద్రుడు తన సంపదను ఇతరుల సంతోషం కోసం ఉపయోగించే స్వభావం ఉన్నవాడు కనుకనే, బుద్ధుడు ఈ ఉపాయాన్ని సూచించాడంటారు. పైగా ఈ సుచంద్రుని కథ 'మహాయాన బౌద్ధానికి' సంబంధించింది. మహాయాన బౌద్ధం ఒక పక్క బుద్ధుని బోధలను అనుసరిస్తూనే... మంత్రతంత్రాలనూ, దేవీదేవతలను విశ్వసిస్తుంది.

## వసుంధర ఆరాధన

లక్ష్మీదేవిని తలపించే వసుంధర మూర్తిని నేపాల్, టిబెట్ ప్రాంతాలలో ఎక్కువగా ఆరాధిస్తారు. ముఖ్యంగా ఖాట్మాండు లోయ చుట్టుపక్కల నివసించే నేవార్ అనే తెగలోని బౌద్ధులు ఈమెను కులదేవతగా భావిస్తారు. వసుంధరను ఆరాధిస్తే కేవలం సిరిసంపదలే కాదు... ధనధాన్యాలు, సంతానభాగ్యం లభిస్తాయన్నది భక్తుల నమ్మకం. వసుంధర అనుగ్రహం కేవలం భౌతికమైన సంపదలను మాత్రమే కాకుండా, ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని కూడా ప్రసాదిస్తుందన్నది వారి విశ్వాసం.

## అదే రూపం!

వసుంధరాదేవి రూపు ముమ్మూర్తులా లక్ష్మీదేవిని పోలి ఉంటుంది. ఒక పద్మం మీద ఆసీనురాలై, లలితాసనంలో కూర్చుని ఉంటుంది. అభయవరద హస్తాలతో... వరికంకులు, ధనరాశు లూ నిండిన చేతులతో, లక్ష్మీదేవికి మరో రూపు అన్న నమ్మకాన్ని బలపరుస్తూ ఉంటుంది. ఒకో సందర్భంలో కుబేరునికి ప్రతిరూపం అయిన వైశ్రవణుడు అనే బౌద్ధ దేవత ఆమె చెంతనే ఉంటాడు.

ఇదీ నేపాలువారు ఆరాధించే లక్ష్మీదేవి కథ! కేవలం నేపాలు ప్రజలే కాదు, ధనప్రాప్తి పొందాలనుకునేవారు ఎందరో 'ఓం వసుంధరే స్వాహా!' అన్న మంత్రాన్ని జపించడం ద్వారా సంపదను పొందవచ్చని నమ్ముతారు.

## ధనత్రయోదశి - లక్ష్మీదేవికి అంకితం !

మనుషులకు భౌతికమైన సుఖాలను అందించేది సంపద. సంపద అనగానే తరగనంత ధనం అనుకుంటారు. కానీ, కనీస అవసరాలకు లోటు లేకుండా ఉండటం కూడా సంపదే! అందుకే సంపదకు భాగ్యం అన్న పర్యాయపదం కూడా ఉంది. అలాంటి సంపదను మనకు నిరంతరాయంగా ప్రసాదించే తల్లి లక్ష్మీదేవి. ఆ తల్లిన కొలుచుకునే రోజు ధనత్రయోదశి ని పర్వదినంగా భావిస్తాము.

దీపావళికి ముందు వచ్చే త్రయోదశి తిథినాడు వస్తుంది కాబట్టి ఈ పండుగను ధనత్రయోదశి అని కానీ ధన్‌తేరస్ అని కానీ అంటారు. ఒకరకంగా దీపావళి పండుగ ధనత్రయోదశితోనే మొదలవుతుంది. క్షీరసాగరమథనంలో లక్ష్మీదేవి ఈరోజే ఆవిర్భవించిందని ఒక నమ్మిక. అందుకనే కొందరు లక్ష్మీదేవికి ప్రతిరూపాలైన ఆభరణాలను ఈ రోజు పాలతో కడుగుతారు. ఇక ఈ రోజున వెండి, బంగారు వస్తువులు తీసుకుంటే శుభమన్న ప్రచారం కూడా ఒకటి మొదలైంది. కానీ తప్పనిసరిగా వస్తువులు తీసుకోవాలని కానీ, ఇంత మొత్తంలో తీసుకోవాలని కానీ శాస్త్రంలో ఎక్కడా లేదు. ఏదన్నా విలువైన వస్తువు కొనుక్కునే ఆసక్తి, స్తోమత ఉన్నవారికి ఇది శుభప్రదమైన రోజు మాత్రమే!

ఉత్తరాదిన ఈ పండుగని చాలా ఘనంగా చేసుకుంటారు. ఈ రోజున తమ ఇంటిని చూసేందుకు సాక్షాత్తూ ఆ లక్ష్మీదేవి వస్తుందని వారి నమ్మకం. అందుకనే ఇళ్లను శుచిగా, శుభ్రంగా ఉంచుకుంటారు. ఆ దేవిని ఆహ్వానిస్తూ సాయంవేళ ఇంటి ముందర రంగురంగుల ముగ్గులను వేస్తారు.

దీపాలను వెలిగించి ఆమెకు దారి చూపుతారు. ఇక ఆమెను స్తుతించి, పూజించి, ఆరతులిచ్చి తమ ఇంట్లో శాశ్వతంగా నిలిచిపొమ్మని వేడుకుంటారు. ఈ రోజున లక్ష్మీదేవిని మనసారా వేడుకున్నవారికి దారిద్ర్యమనేదే ఉండదని భక్తుల నమ్మకం!

### లక్ష్మీదేవి దివ్య శక్తులు

లక్ష్మీ దేవి గురించి వివిధ కథలు పురాణాలలోను, ఇతిహాసాలలోను ఉన్నాయి. శ్రీ మహా విష్ణువునకు సృష్ట్యాది నుండి లక్ష్మీదేవి తోడుగానే ఉందని, ఆమె 'నిత్యానపాయిని' లక్ష్మీనారాయణులు వేరు వేరు కాదని శ్రీవైష్ణవ సంప్రదాయంలో చెప్పారు. సృష్ట్యాదిలో దేవి (మహాశక్తి) సృష్టిని పాలించడానికి విష్ణువుకు తోడుగా ఉండమని లక్ష్మీదేవిని ప్రసాదించిందని దేవీ భాగవతంలో చెప్పారు. ఒకసారి లక్ష్మీదేవి విష్ణువు నుండి వేరు కావడం వలన విష్ణువు శక్తి హీనుడయ్యాడు. అప్పుడు బ్రహ్మ ఆనతిపై భృగు మహర్షి తపస్సు చేయగా లక్ష్మి, భృగువు, ఖ్యాతిల కుమార్తెగా జన్మించింది. ఆమెను భృగువు విష్ణువుకు ఇచ్చి పెండ్లి చేశాడు. కనుక లక్ష్మీదేవిని 'భార్గవి' అని కూడా అంటారు.

తరువాత ఒకసారి దూర్వాసుని శాపకారణంగా లక్ష్మీదేవి వైకుంఠాన్ని వదలి పాలసముద్రంలో నివసించింది. అమృతం పొందాలని దేవతలు, రాక్షసులు పాలసముద్రాన్ని మందర పర్వతాన్ని కవ్వంగా చేసి వాసుకిని కవ్వపు త్రాటిగా చేసే చిలకడం ప్రారంభించారు. ఆ సమయంలో పాలసముద్రం నుండి కామదేనువు, ఐరావతం, కల్పవఅక్షం మొదలైన వాటితో లక్ష్మీదేవి అవతరించింది. పాలసముద్రంలో నుండి పుట్టింది కనుక ఆమె 'సముద్రరాజ కుమార్తె' అయ్యింది. ఆమెతో పాటే జన్మించిన చంద్రుడు లక్ష్మీకి సోదరుడయ్యాడు. ధనాధి దేవత అయిన ఈ దేవిని శ్రీమహావిష్ణువు భార్యగా చేసుకున్నాడు. విష్ణువు శక్తికి, మాయకు కారణం లక్ష్మీదేవి తోడుండడమే అంటారు. భూదేవి కూడా లక్ష్మీకి మరో అంశ అని చెబుతారు. దేవీ మహాత్మ్యంలో మహాశక్తియే మహాలక్ష్మీగా చెప్పబడింది. ఆమెను అష్ట భుజ మహాలక్ష్మీగా వర్ణించారు. విష్ణువు అవతారాలతో పాటు లక్ష్మీదేవి కూడా అవతరిస్తుందని చెప్పారు. రామావతారం లో సీతగా, కృష్ణావతారంలో రుక్మిణిగా, కలియుగంలో వెంకటేశ్వర స్వామికి అలవేలు మంగగా, విష్ణువుకు లక్ష్మీదేవిగా తోడై ఉంటుంది.

### లక్ష్మీదేవి ఎక్కడ ఉంటే ఏం ఫలితాలను ఇస్తుంది?

అందరికీ ఇష్టమైన దైవం లక్ష్మీదేవి. ఆ దేవి అనుగ్రహాన్ని పొందనివారు ఉండరు. అయితే ఆ తల్లి కరుణ పొందినా వినయంతో ఉండేది కొందరైతే అహంకారంతో అష్టకష్టాలు పడేది మరికొందరు. అందుకే పెద్దలు మానవశరీరంలో ఆ తల్లి ఎక్కడ నివసిస్తే ఏ ఫలితం వస్తుందో సంకేతరూపంలో తెలియజేశారు. ఈవిషయాన్నే జ్యోతిష్య శాస్త్ర రీత్యా పరిశీలిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయి.

– అమ్మవారు పాదస్థానంలో ఉంటే వాళ్ళకు విలాసవంతమైన గృహాలు లభిస్తాయట.

– తొడలలో అమ్మవారి శక్తి ఉంటే ధనసమృద్ధి విశేషంగా కలుగుతుంది.

– గుహ్యభాగంలో ఉంటే భార్యాసుఖం సంసారిక ఆనందం లభిస్తుంది

– రొమ్ముభాగంలో ఉంటే మనోరథాలు శీఘ్రంగా సిద్ధిస్తూ ఉంటాయి.

– కంఠభాగంలో ఆ తల్లి తేజస్సు ఉన్నప్పుడు ఆభరణప్రాప్తి కలుగుతుంది.

– ముఖంలో లక్ష్మీదేవి నివాసమై ఉన్నప్పుడు అన్నసమఅద్ధియేకాక అప్రతిహతమైన ఆజ్ఞాశక్తి, మధురమైన కవితాశక్తి పాండిత్యము లభిస్తాయి.

ఈ ఆరు స్థానాలూ దాటి తలపైకి ఎక్కిందో వాళ్ళ దగ్గర లక్ష్మీదేవి ఉండదు. వివేకహీనుడై దుష్కార్యాలు చేసి తెలివితక్కువతనంతో ఆమె అనుగ్రహాన్ని కోల్పోతాడు. ఈ విషయాన్ని దత్తాత్రేయస్వాములవారు దేవతలకు చెప్పారు. జ్యోతిషరీత్యాపరిశీలిస్తే లక్ష్మీదేవికి సంబంధించిన గ్రహమైన శుక్రుని సంచారంతో పై సంకేతాలు కచ్చితంగా సరిపోతున్నవి అని జ్యోతిష్యులు చెబుతున్నారు.

జగన్మాత అయిన ఆ తల్లి కృప హఠాత్తుగానో, పుట్టుకతోనో మనపై కలుగవచ్చు. సంపదలను అనుగ్రహించే ఆతల్లి ఆసంపదలను ఉపయోగించుకుంటున్నారా లేదా అని పరిక్షిస్తుంది. ఆ అమ్మ దయతో చేరిన ఆ ధనాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ధర్మ, కామ, మోక్షాలను సాధించుకోవటానికి జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి

## శ్రీ లక్ష్మి నారాయణ హృదయం 1

భగవంతుడిని మాతృ రూపాన పూజించడమే దేవి ఉపాసన. ఆ దేవియే మహా శక్తి, మహా మాయా. మహా విద్య. శక్తి భగవంతుడి తేజో స్వరూపం. మూలాధార చక్రంలో సర్పాకారంలో ఉండేది ఆ పరాశాక్తే. ప్రపంచమంతా ఆ శక్తే నిండి ఉంది. సూర్యునిలోని ప్రకాశం, పూవులలోని సుగంధం, ప్రకృతి లోని సౌందర్యం, ఇంద్రధనస్సు లోని వర్ణాలు, మనస్సులోని వివేకం, భక్తులలోని భక్తి, యోగుల లోని యోగం, ఇంద్రియ నిగ్రహం ఆమె.

ఈ సృష్టి ఏర్పడినది ప్రకతి– పురుషుల కలయిక వల్లనే. పురుషుడు కూడా జగన్మాత వల్లనే శ్రీమంతుడు అవుతున్నాడు కనుక వేదం జగన్మాత అయిన ఈ శ్రీనే, శ్రీదేవిగా శ్రీసూక్తం ద్వారా స్తుతించింది. భగవద్గీతలో, భగవానుడు, ఈ కనిపించే విశ్వమంతా, స్థూల ప్రకృతి అని, శ్రీ మహా లక్ష్మి దేవి దైవీప్రకృతి అని చెప్పారు. ఈ దివ్య దంపతులు సర్వదా తమ కృపా దృష్టిని మనపై ప్రసరిస్తూ ఉంటారు. మనం చెయ్యాల్సిందల్లా, పూర్తి భక్తి విశ్వాసాలతో వారిని స్తుతించడం, నామ జపం చెయ్యడం.

కొన్ని స్తోత్రాలు శక్తివంతమయిన మంత్రాలను, బీజాక్షరాలను కలిగి ఉంటాయి. ఇతర పద్ధతుల ద్వారా దుర్లభమయిన దైవ అనుగ్రహాన్ని సులభంగా అందరూ సంపాదించుకోవడానికి, మన ఋషులు/ ఆచార్యులు ఈ బీజాక్షరాలను మంత్రాలలో అల్లి, చదివే మనకు తెలియకుండా ఇమిడ్చి, ఇవి చదివిన వాళ్లకి వాళ్ళకు తెలియకుండానే సత్ఫలితాలు కలిగే వరాన్ని ప్రసాదించారు. సకల సౌభాగ్యాలను ప్రసాదించగల 'శ్రీ లక్ష్మి నారాయణ హృదయం' ఇటువంటి అరుదయిన శ్లోకాలలో ఒకటి.

'అధర్వ రహస్యం' అనే గ్రంధం లోని ఉత్తర ఖండం లోని శ్రీ భృగు మహర్షి కృత 'లక్ష్మి నారాయణ హృదయం' (లక్ష్మి- నారాయణుల మనస్సు) ఎంతో అధ్భుతమయినది. ఇది చదివిన వాళ్లకు సకల సంపదలను ప్రసాదించడమే కాక, మంద బుద్ధులను కూడా విజ్ఞానఖనులను చేస్తుంది. ఇందులో 'నారాయణ హృదయం' , 'లక్ష్మి హృదయం' అని రెండు భాగాలు ఉన్నాయి. పవిత్రమయిన, పరమ శక్తివంతమయిన ఈ ప్రార్ధన ఎంతో కాలం గుహ్యంగా ఉంచబడింది. ఈ స్తోత్రం, గురు ముఖతా స్వీకరించ వలసిన అవసరం ఉంది. అలా వీలు లేని వాళ్ళు ఎక్కడయినా లక్ష్మీ సమేత హయగ్రీవుని సన్నిధికి వెళ్లి, ఆయనకు నమస్కరించి, హయగ్రీవుడిని గురువుగా భావించి, ఆయన వద్ద ఈ శ్లోకాన్ని ఉపదేశం తీసుకున్నట్లు అనుకోవాలి.

ఈ స్తోత్రం చదివేందుకు ఒక విధానం ఉంది. ముందుగా, నారాయణ హృదయం చదివి, తరువాత లక్ష్మి హృదయం చదివి, మరలా నారాయణ హృదయం చదవాలి. ఈ దివ్య దంపతులు సర్వదా విడతీయలేని అభేధ స్థితిలో, ఏకమయి ఉంటారు కనుక ఈ పారాయణ విధానం ఉన్నతమైనదిగా భావించి, తాత్పర్య సహితంగా సహా ఇక్కడ వివరించడం జరుగుతోంది.

## శ్రీ నారాయణ హృదయం

"ఉద్యదాదిత్య సంకాశం పీతవాసం చతుర్భుజం । శంకచక్ర గదాపాణిం ధ్యాయేత్ లక్ష్మీపతిం హరిం"

భావం:

ఉదయించే సూర్యుడి తేజస్సుతో, పీతాంబరం( పసుపు వస్త్రాలు) ధరించి, నాలుగు భుజములు కలవాడు, శంఖము, చక్రము, గద, మొదలగు ఆయుధాలు ధరించిన వాడు, లక్ష్మి దేవి పతి అయిన హరిని ధ్యానించుచున్నాను.

త్రిలోక్య ఆధార చక్రం తదుపరి కమఠం తత్ర చానంత భోగి,
తన్మధ్యే భూమి పద్మాన్కుశ శిఖరదళం కర్ణికాభూత మేరుం ,
తత్రత్యం శాంతమూర్తిం మణి మయమకుటం కుండలోత్భాసితంగం ,
లక్ష్మీనారాయణాఖ్యం సరసిజ నయనం సంతతం చింతయామః

భావం: కలువల వంటి కన్నులు కలవారు, శాంతమూర్తులు, రత్నఖచిత కిరీటము, ఆభరణాలు ధరించినవారు, మూడు లోకాలకు ఆధారమయిన జగదాధార చక్రమందు ఆదిశేషునితో చుట్టబడిన తాబేలు, మధ్య భూమిపై , అంకుశము వంటి పద్మ దళం పైనున్న బంగారు మేరు పర్వతం పై కొలువున్న లక్ష్మీనారాయణులను ధ్యానించుచున్నాను.

అస్య నారాయణ హృదయ స్తోత్ర మహా మంత్రస్య , బ్రహ్మా ఋషిః
అనుష్టుప్ ఛందః, నారాయణో దేవతా, నారాయణ ప్రీత్యర్థం జపే వినియోగః

బ్రహ్మా ఋషిగా, అనుష్టుప్ ఛందస్సులో రచించిన ఈ నారాయణ హృదయం స్తోత్రాన్ని, నారాయణుడి అనుగ్రహం కోసం పఠిస్తున్నాను.

1 . ఓం నారాయణః పరంజ్యోతిరాత్మ నారాయణః పరః
నారాయణః పరం బ్రహ్మ నారాయణ నమోస్తుతే ॥

భావం: నారాయణుడే పరం జ్యోతి, నారాయణుడే పరమాత్మ, నారాయణుడే పరబ్రహ్మ, అట్టి నారాయణుడికి నమస్కారము.

2 . నారాయణః పరో దేవో ధాతా నారాయణః పరః
నారాయణః పరో ధాతా నారాయణ నమోస్తుతే ॥

భావం: పర దేవతగా, మోక్ష ప్రదాతగా, పర లోకాన్ని చేరుకోవడానికి మార్గదర్శిగా, సహాయకుడిగా ఉన్న నారాయణుడికి నమస్కారము.

3. నారాయణః పరం ధామ ధ్యానం నారాయణః పరః
నారాయణః పరో ధర్మో నారాయణ నమోస్తుతే ॥

భావం: పరంధామునిగా, పరమ ధ్యాన మూర్తిగా, ఆచరించవలసిన పరమ ధర్మంగా ఉన్న నారాయణునికి నమస్కారము.

4 . నారాయణః పరో దేవో విద్యా నారాయణః పరః
విశ్వం నారాయణ స్సాక్షాత్ నారాయణ నమోస్తుతే ॥

భావం: దేవతలందరికీ అధిదేవతగా, విద్యలకు అధిపతిగా, ఈ విశ్వమే సాక్షాత్తు తానయిన నారాయణుడికి నమస్కారము.

5 . నారాయణాద్ విధిర్జాతో జాతో నారాయణాద్ భవః
జాతో నారాయణాద్ ఇంద్రో నారాయణ నమోస్తుతే ॥

భావం: బ్రహ్మ, శివ, ఇంద్రాదులు నారాయణుడి నుండే జన్మించారు. అట్టి నారాయణుడికి నమస్కారము.

6 . రవిర్నారాయణస్తేజ చంద్రో నారాయణోమహః
వహ్నిర్నారాయణః స్సాక్షాత్ నారాయణ నమోస్తుతే ॥

భావం: సూర్యుడు నారాయణుడి వల్లనే ప్రకాశిస్తున్నాడు, చంద్రుడు నారాయణుడి నుంచి కాంతిని(వెలుగును) పొందుతున్నాడు. అగ్ని ప్రత్యేక్ష నారాయణుడి స్వరూపమే! అట్టి నారాయణుడికి నమస్కారము

7 . నారాయణ ఉపాస్య స్యాద్ గురుర్నారాయణః పరః
నారాయణః పరోబోధో నారాయణ నమోస్తుతే ॥

భావం: పరమ గురువుగా, పరమ జ్ఞానంగా ఉన్న నారాయణుడిని తప్పక ధ్యానించవలెను. అట్టి నారాయణుడికి నమస్కారము.

8 . నారాయణ పరం ముఖ్యం సిద్ధి నారాయణః సుఖం
హరిర్నారాయణ శుద్ధిర్నారాయణ నమోస్తుతే ॥

భావం: ప్రాణులు చేరుకోవలసిన పరమ గమ్యం నారాయణుడు. నారాయణుడే విజయానికి, పవిత్రతకు (నారాయణ నామ భజన ద్వారా మనుషుల పాపాలు తొలగించ బడతాయి కనుక) మూల కారకుడు. అట్టి నారాయణుడికి నమస్కారము.

9. నిగమ వేదితానంత కళ్యాణ గుణ వారిధే ,
నారాయణ నమో2స్తు నరకార్ణవ తారక ॥

భావం: వేదాలచే అనంతమయిన సుగుణాల రాసిగా స్తుతించబడి , భవ సాగారమనే నరకాన్ని దాటించే వారధిగా ఉన్న నారాయణుడికి నమస్కారము.

10.జన్మమృత్యు జరావ్యాధిపారతంత్ర్యాదిబిః సదా,
దోషైరస్పష్ట రూపాయ నారాయణ నమోస్తుతే ॥

భావం: బంధాల వల్ల జనించే జన్మ, మృత్యు, జరా, వ్యాధి వంటి ఈతి బాధలకు అతీతమయిన నారాయణుడికి నమస్కారము.

11. వేదశాస్త్రార్థ విజ్ఞాన సాధ్యభక్త్యేకగోచర ,
నారాయణ నమోస్తేస్తూ, మాముద్ధర భవార్నవాత ॥

భావం: వేద శాస్త్రాలు అందించే విజ్ఞానము, భక్తి మూలంగా మాత్రమే అవగతమయ్యే స్వరూపం కల ఓ నారాయణా! నీకు నమస్కారము. నన్నీ భావ బాధలనుంచి విముక్తుడిని గావించు.

12. నిత్యానంద మహోదార పరాత్పర జగత్పతే ,
నారాయణ నమోస్తేస్తూ మోక్ష సామ్రాజ్య దాయినే ॥

భావం: పరమానంద స్థితిలో నిత్యం ఉండేవాడు, ఉదారుడు, ఈ జగత్తుకు అధిపతి, మోక్ష ప్రదాయకుడు అయిన నారాయణుడికి నమస్కారము.

13. ఆబ్రహ్మస్తంబ పర్యంతం అఖిలాత్మమహాశ్రయ ,
సర్వ భూతాత్మ భూతత్మన్, నారాయణ నమోస్తుతే ॥

భావం: పిపీలికాది (సృష్టిలో అతి చిన్నదైన చీమ నుంచి) బ్రహ్మ పర్యంతము , సమస్త ప్రాణులలో వ్యాపించి ఉన్న నారాయణుడికి నమస్కారము.

14.పాలితశేష లోకాయ ,పుణ్యశ్రవణ కీర్తన ,
నారాయణ నమస్తేస్తు, ప్రళయోధక శాయినే ॥

భావం: సమస్త లోక రక్షకుడు, తన నామం విన్నంతనే శుభాలను ప్రసాదించేవాడు, ప్రళయ సమయంలో క్షీర సాగారంపై శయనించేవాడు అయిన నారాయణుడికి నమస్కారము.

15.నిరస్త సర్వదోషాయ భక్త్యాది గుణదాయినే ,
నారాయణ నమస్తేస్తు ,త్వం వినా నహి మే గతిః ॥

భావం: అన్నీ దోషాలను, దుర్గుణాలను నిర్మూలించి, భక్తి వంటి సుగుణాలను పెంపొందించేవాడు అయిన నారాయణుడికి నమస్కారము. నీవు తప్ప నాకు వేరే గతి లేదు స్వామీ, నీవే దిక్కు.

16. ధర్మార్ధ కామ మోక్షాఖ్య పురుషార్థ ప్రదాయినే,
నారాయణ నమస్తేస్తు పునస్తేస్తూ నమో నమః ॥

భావం: ధర్మ, అర్ధ, కామా మొక్షాలనే చతుర్విధ పురుషార్థాలను ప్రసాదించేవాడు అయిన నారాయణుడికి మరలా మరలా అనేక నమస్కారములు.

## అథ ప్రార్థన

17. నారాయణ త్వమేవాసి దహరాఖ్యే హృది స్థితః
ప్రేరిత ప్రేర్యమాణానాం, త్వయా ప్రేరిత మానస

భావం: ఓ నారాయణా! మనస్సనే ఆకాశంలో నివశించేవాడవు. నేను చేసే ప్రతీ పనికీ కారకుడవు.మనస్సును నడిపించేది కూడా నీవే.

18. త్వదాజ్ఞాం శిరసా కృత్వా భజామి జన పావనం ,
నానోపాసన మర్గానాం భవ కఅద్ భావభోధకః ॥

భావం: నీ ఆజ్ఞానుసారంగా చరించి, జనులు తమ జీవనం పావనం చేసుకుంటున్నారు. నీ సేవకై అనేక ఉపాసనా మార్గాలు సృష్టించిన నీవే, వాటి అర్థాలను బోధించి, మేము ఆచరిన్చేలా దీవించు.

19.భావార్థకృద్ భావాతీతో భవ సౌఖ్యప్రదో మమ ,
త్వన్మాయామోహితం విశ్వం త్వయైవ పరికల్పితం ॥

భావం: ఊహింపనలవి కాని స్వరూపం కలవాడవు. ఈ జగత్తంతా నీచే సృష్టించబడి, నీ మాయచే ఆవరింపబడి ఉన్నది. నాకు ప్రశాంత జీవితాన్ని అనుగ్రహించు.

20. త్వధదిష్టాన మాత్రేన సా వై సర్వార్థ కారిణి
త్వమేవ తాం పురస్కృత్య మమ కామాన్ సమర్ధయ ॥

భావం: నీ సంకల్ప మాత్రం చేత అన్ని కార్యములూ సఫలమవుతాయి. అట్టి నీవే పూనుకుని, నా కోరికలను నెరవేర్చు.

21. న మే త్వదన్యస్త్రాతాస్తి త్వదన్యన్న హి దైవతం,
త్వదన్యం హి నహి జానామి పాలకం పుణ్య వర్ధనం ॥

భావం: నీవు తప్ప నాకు వేరే రక్షకుడు లేదు. నీవు తప్ప వేరే దైవం లేదు. నీవు తప్ప నాకేమీ తెలియదు. నీవే నా పాలకుడవు, నా పుణ్య వర్ధకుడవు.

22. యవత్సాంసారికో భావో మనస్స్థో భావనాత్మకః
తావత్ సిద్ధిర్భవేత్ సాధ్యా సర్వదా సర్వదా విభో ॥

భావం: నా మనస్సుకు అధిపతివి నీవు. అందుకే నా మనసు నుండి జనించే కోరికలన్నిటినీ నీవే తీర్చాలి, స్వామీ!

23. పాపినమహం ఏకగ్రో, దయాళూనాం త్వమగ్రణీః
దయనీయో మదన్యోస్తి తవ కో అత్ర జగత్రయే ॥

భావం: పాపులలో నేను మహాపాపిని. నీవు పరమ దయాళుడవు. కనుక ముల్లోకాలలో నీ దయను పొందదగిన అర్హత నాకే ఉంది.

24. త్వయాహం నైవ సృష్టశ్చేత్ , న స్యాత్తవ దయాళుతా ,
ఆమాయో వా న సృష్టశ్చేత్ ఔషదస్య వృథోదయః

భావం: వ్యాధి లేకపోతే మందులు నిరుపయోగమయినట్లు నీవు నన్ను సృష్టించకుండా ఉంటే, నీ దయ నిరుపయోగమయ్యేది కదా!

25.పాపసంగ పరిశ్రాంత్ల పాపాత్మా పాప రూప
త్వదన్న కోత్ర పాపేభ్య, త్రాతాస్తి జగతీ తలే॥

భావం: పాపాలు చేసి అలసిపోయిన వారికి, పాపాత్ములకు, ప్రతీ చోటా పాపమే గోచరించే వానికి, నీవు తప్ప ఈ జగత్తులో వేరే రక్షకుడు లేడు.

26. త్వమేవ మాతా చ పితా త్వమేవ । త్వమేవ బందుశ్చ సఖా త్వమేవ॥
త్వమేవ సేవ్యశ్చ గురుస్త్వమేవ । త్వమేవ సర్వం మమ దేవ దేవ ॥

భావం: దేవదేవా ! నా తల్లివీ, తండ్రివీ నువ్వే. నా బంధువువూ, మిత్రుడివీ నువ్వే. నీవే సేవిమ్పతగిన వాడవు, గురుడవు. నాకు అన్నీ నువ్వే.

### ఫల శ్రుతి

27. ప్రార్థనా దశకం చైవ మూలాష్టక మతః పరం
యః పఠేత్ శ్రుణుయాన్నిత్యం , తస్య లక్ష్మి స్థిరా భవేత్॥
28. నారాయణస్య హృదయం సర్వాభీష్ట ఫలప్రదం ,
లక్ష్మి హృదయకం స్తోత్రం యది చైతద్వినాకఅతం॥
29. తత్ సర్వం నిష్ఫలం ప్రోక్తం లక్ష్మి క్రుధ్యతి సర్వదా,
ఏతత్ సంకలితం స్తోత్రం సర్వాభీష్ట ఫల ప్రదం॥
30. జపేత్ సంకలితం కృత్వాసర్వభీష్టమవప్నుయాత్ ,
నారాయణస్య హృదయం ఆదౌ జప్త్వాతథా పరం॥
31.లక్ష్మి హదయకం స్తోత్రం జపెన్ నారాయణం పునః ,
పునర్ నారాయణం జప్త్వా పునర్ లక్ష్మినుతీం జపేత్ ॥
32. త్వద్ హోమాధికం కుర్యాత్ ఏతత్ సంకలితం శుభం,
ఏవం మధ్యే ద్వివారేణ జపేత్ సంకలితం అశుభం॥
33. లక్ష్మి హృదయకే స్తోత్రే సర్వమన్యత్ ప్రకాశితం,
సర్వాన్ కామానవాప్నోతి ఆధి వ్యాధి భయం హరేత్॥
34 .గోప్యమేతత్ సదా కుర్యాత్ న సర్వత్ర ప్రకాశయేత్ ,
ఇతి గుహ్యతమం శాస్త్రం ప్రోక్తం బ్రహ్మాదిభిహ్పురా ॥
35. లక్ష్మి హృదయ ప్రోక్తేన విధినా సాధయేత్ సుదీ ,
తస్మాద్ సర్వ ప్రయత్నేనసాధాయేత్ గోపయేత్ సుదీ ॥
36. యత్రైతత్ పుస్తకం తిష్టేత్, లక్ష్మి నారాయణాత్మకం,
భూత పైశాచ వేతాళ భయం నైవతుసర్వదా ॥
37. భృగు వారే తధా రాత్రౌ పూజయేత్ పుస్తక ద్వయం ,
సర్వదా సర్వదా స్తుత్యం గోపయేత్ సాధయేత్ సుదీ,
గోపనాత్ సాధనా లోకే ధన్యో భవతి తత్వతః ॥

భావము: ఈ పది శ్లోకాలను, నారాయణ అష్టాక్షరీ మంత్రాన్ని చదివినా, విన్నా వారి ఇంట లక్ష్మి స్థిర నివాసం ఏర్పరచుకుంటుంది. ఈ నారాయణ హృదయం చదివి, లక్ష్మి హృదయం చదవనట్లయితే,

అది నిష్ఫలం. నారాయణ హృదయం చదివి, లక్ష్మి హృదయం చదివినట్లయితే, అన్నీ కోరికలూ నెరవేరుతాయి. లక్ష్మి కటాక్షం కోసం మొదట నారాయణ హృదయం చదివి, తర్వాత లక్ష్మి హృదయం చదివి మరలా నారాయణ హృదయం చదవాలి. హోమాల్లో నారాయణ హృదయం చదివినా ఇదే పద్ధతి పాటించాలి. లక్ష్మి హృదయం స్తోత్రం అన్నీ కోరికలనూ తీర్చి, బాధలను, భయాన్ని, రోగాలను పోగొడుతుంది. ఈ స్తోత్రం ఉన్నా ఇంత ఎటువంటి భూత ప్రేత పిశాచ బాధల పీడా ఉండదు. ఈ స్తోత్రం శుక్రవారం రాత్రి చదవాలి. దీనిని గోప్యంగా ఉంచే ప్రయత్నం చెయ్యాలి.

ఇతి అథర్వ రహస్యే ఉత్తర భాగే శ్రీ నారాయణ హృదయం సమాప్తం

## అష్టలక్ష్మీ స్తోత్రం

### ఆదిలక్ష్మి

సుమనస వందిత సుందరి మాధవి, చంద్ర సహెూదరి హేమమయే
మునిగణ వందిత మోక్షప్రదాయని, మంజుల భాషిణి వేదనుతే ।
పంకజవాసిని దేవ సుపూజిత, సద్గుణ వర్షిణి శాంతియుతే
జయ జయహే మధుసూదన కామిని, ఆదిలక్ష్మి పరిపాలయ మామ్ ॥

### ధాన్యలక్ష్మి

అయికలి కల్మష నాశిని కామిని, వైదిక రూపిణి వేదమయే
క్షీర సముద్భవ మంగళ రూపిణి, మంత్రనివాసిని మంత్రనుతే ।
మంగళదాయిని అంబుజవాసిని, దేవగణాశ్రిత పాదయుతే
జయ జయహే మధుసూదన కామిని, ధాన్యలక్ష్మి పరిపాలయ మామ్ ॥

### ధనలక్ష్మి

ధిమిధిమి ధింధిమి ధింధిమి-దింధిమి, దుంధుభి నాద సుపూర్ణమయే
ఘుమఘుమ ఘుంఘుమ ఘుంఘుమ ఘుంఘుమ, శంఖ నినాద సువాద్యనుతే ।
వేద పూరాణేతిహాస సుపూజిత, వైదిక మార్గ ప్రదర్శయుతే
జయ జయహే మధుసూదన కామిని, ధనలక్ష్మి రూపేణా పాలయ మామ్ ॥

### గజలక్ష్మి

జయ జయ దుర్గతి నాశిని కామిని, సర్వఫలప్రద శాస్త్రమయే
రథగజ తురగపదాతి సమావఅత, పరిజన మండిత లోకనుతే ।
హరిహర బ్రహ్మ సుపూజిత సేవిత, తాప నివారిణి పాదయుతే
జయ జయహే మధుసూదన కామిని, గజలక్ష్మీ రూపేణ పాలయ మామ్ ॥

### ధైర్యలక్ష్మి

జయవరవర్షిణి వైష్ణవి భార్గవి, మంత్ర స్వరూపిణి మంత్రమయే
సురగణ పూజిత శీఘ్ర ఫలప్రద్య్న వికాసిని శాస్త్రనుతే ।
భవభయహారిణి పాపవిమోచని, సాధు జనాశ్రిత పాదయుతే
జయ జయహే మధు సూధన కామిని, ధైర్యలక్ష్మీ పరిపాలయ మామ్ ॥

సంతానలక్ష్మి

అయిఖగ వాహిని మోహిని చక్రిణి, రాగవివర్ధిన్ని నమయే
గుణగణవారధి లోకహితైషిణి, సప్తస్వర భూషిత గాననుతే ।
సకల సురాసుర దేవ మునీశ్వర, మానవ వందిత పాదయుతే
జయ జయహే మధుసూదన కామిని, సంతానలక్ష్మీ పరిపాలయ మామ్ ॥

విద్యాలక్ష్మి

ప్రణత సురేశ్వరి భారతి భార్గవి, శోకవినాశిని రత్నమయే
మణిమయ భూషిత కర్ణవిభూషణ, శాంతి సమావఅత హాస్యముఖే ।
నవనిధి దాయిని కలిమలహారిణి, కామిత ఫలప్రద హస్తయుతే
జయ జయహే మధుసూదన కామిని, విద్యాలక్ష్మీ సదా పాలయ మామ్ ॥

విజయలక్ష్మి

జయ కమలాసిని సద్గతి దాయిని, నవికాసిని గానమయే
అనుదిన మర్చిత కుంకుమ ధూసర, భూషిత వాసిత వాద్యనుతే ।
కనకధరాస్తుతి వైభవ వందిత, శంకరదేశిక మాన్యపదే
జయ జయహే మధుసూదన కామిని, విజయలక్ష్మీ పరిపాలయ మామ్ ॥

## శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రమ్

దేవ్యువాచ

దేవదేవ! మహాదేవ! త్రికాల్జ్ఞ! మహేశ్వర! కరుణాకర దేవేశ! భక్తానుగ్రహకారక!
అష్టోత్తర శతం లక్ష్మ్యా శ్రోతుమిచ్ఛామి తత్త్వత

ఈశ్వర ఉవాచ

దేవి! సాధు మహాభాగే మహాభాగ్య ప్రదాయకమ్ । సర్వైశ్వర్యకరం పుణ్యం సర్వపాప ప్రణాశనమ్ ॥
సర్వదారిద్ర్య శమనం శ్రవణాద్భుక్తి ముక్తిదమ్ । రాజవశ్యకరం దివ్యం గుహ్యాద్-గుహ్యతరం పరమ్ ॥
దుర్లభం సర్వదేవానాం చతుష్షష్టి కళాస్పదమ్ ।
పద్మాదీనాం వరాంతానాం నిధీనాం నిత్యదాయకమ్ ॥
సమస్త దేవ సంసేవ్యమ్ అణిమాద్యష్ట సిద్ధిదమ్ । కిమత్ర బహునోక్తేన దేవీ ప్రత్యక్షదాయకమ్ ॥
తవ ప్రీత్యాద్య వక్ష్యామి సమాహితమనాశ్శఋణుః । అష్టోత్తర శతస్యాస్య మహాలక్ష్మీస్తు దేవతా ॥
క్లీం బీజ పదమిత్యుక్తం శక్తిస్తు భువనేశ్వరీ । అంగన్యాసః కరన్యాసః స ఇత్యాది ప్రకీర్తితః ॥

ధ్యానమ్

వందే పద్మకరాం ప్రసన్నవదనాం సౌభాగ్యదాం భాగ్యదాం।
హస్తాభ్యామభయప్రదాం మణిగ్గణైః నానావిధైః భూషితామ్ ॥
భక్తాభీష్ట ఫలప్రదాం హరిహర బ్రహ్మాధిభిస్సేవితాం ।

పార్శ్వే పంకజ శంఖపద్మ నిధిభ్ఙి యుక్తాం సదా శక్తిభిః ॥
సరసిజ నయనే సరోజహస్తే ధవళ తరాంశుక గంధమాల్య శోభే ।
భగవతి హరివల్లభే మన్జ్ఞే త్రిభువన భూతికరి ప్రసీదమహ్యామ్ ॥

ఓం

ప్రకృతిం, వికృతిం, విద్యాం, సర్వభూత హితప్రదామ్ ।
శ్రద్ధాం, విభూతిం, సురభిం, నమామి పరమాత్మికామ్ ॥
వాచం, పద్మాలయాం, పద్మాం, శుచిం, స్వాహాం, స్వధాం, సుధామ్ ।
ధన్యాం, హిరణ్యయీం, లక్ష్మీం, నిత్యపుష్టాం, విభావరీమ్ ॥
అదితిం చ, దితిం, దీప్తాం, వసుధాం, వసుధారిణీమ్ ।
నమామి కమలాం, కాంతాం, క్షమాం, క్షీరోద సంభవామ్ ॥
అనుగ్రహపరాం, బుద్ధిం, అనఘాం, హరివల్లభామ్ ।
అశోకా, మమతాం దీప్తాం, లోకశోక వినాశినీమ్ ॥
నమామి ధర్మనిలయాం, కరుణాం, లోకమాతరమ్ ।
పద్మప్రియాం, పద్మహస్తాం, పద్మాక్షీం, పద్మసుందరీమ్ ॥
పద్మోద్భవాం, పద్మముఖీం, పద్మనాభప్రియాం, రమామ్ ।
పద్మమాలాధరాం, దేవీం, పద్మినీం, పద్మగంధినీమ్ ॥
పుణ్యగంధాం, సుప్రసన్నాం, ప్రసాదాభిముఖీం, ప్రభామ్ ।
నమామి చంద్రవదనాం, చంద్రాం, చంద్రసహోదరీమ్ ॥
చతుర్భుజాం, చంద్రరూపాం, ఇందిరా,మిందుశీతలామ్ ।
ఆహ్లోద జననీం, పుష్టిం, శివాం, శివకరీం, సతీమ్ ॥
విమలాం, విశ్వజననీం, తుష్టిం, దారిద్ర్య నాశినీమ్ ।
ప్రీతి పుష్కరిణీం, శాంతాం, శుక్లమాల్యాంబరాం, శ్రియమ్ ॥
భాస్కరీం, బిల్వనిలయాం, వరారోహాం, యశస్వినీమ్ ।
వసుంధరా, ముదారాంగాం, హరిణీం, హేమమాలినీమ్ ॥
ధనధాన్యకరీం, సిద్ధిం, స్త్రైణసౌమ్యాం, శుభప్రదామ్ ।
నృపవేశ్మ గతానందాం, వరలక్ష్మీం, వసుప్రదామ్ ॥
శుభాం, హిరణ్యప్రాకారాం, సముద్రతనయాం, జయామ్ ।
నమామి మంగళాం దేవీం, విష్ణు వక్షస్థలస్థితామ్ ॥
విష్ణుపత్నీం, ప్రసన్నాక్షీం, నారాయణ సమాశ్రితామ్ ।
దారిద్ర్యధ్వంసినీం, దేవీం, సర్వోపద్రవ వారిణీమ్ ॥
నవదుర్గాం, మహాకాళీం, బ్రహ్మ విష్ణు శివాత్మికామ్ ।
త్రికాలజ్ఞాన సంపన్నాం, నమామి భువనేశ్వరీమ్ ॥

లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగధామేశ్వరీమ్ ।
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురామ్ ॥
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవద్-బ్రహ్మేంద్ర గంగాధరామ్ ।
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ॥
మాతర్నమామి! కమలే! కమలాయతాక్షి! । శ్రీ విష్ణు హృత్-కమలవాసిని! విశ్వమాతః!
క్షీరోదజే కమల కోమల గర్భగౌరి! లక్ష్మీ! ప్రసీద సతతం సమతాం శరణ్యే ॥

త్రికాలం యో జపేత్ విద్వాన్ షణ్మాసం విజితేంద్రియః ।
దారిద్ర్య ధ్వంసనం కృత్వా సర్వమాప్నోత్-యయత్నతః ॥
దేవీనామ సహస్రేషు పుణ్యమష్టోత్తరం శతమ్ ।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః ॥
భృగువారే శతం ధీమాన్ పఠేత్ వత్సరమాత్రకమ్ ।
అష్టైశ్వర్య మవాప్నోతి కుబేర ఇవ భూతలే ॥
దారిద్ర్య మోచనం నామ స్తోత్రమంబాపరం శతమ్ ।
యేన శ్రియ మవాప్నోతి కోటిజన్మ దరిద్రతః ॥

భుక్త్వాతు విపులాన్ భోగాన్ అంతే సాయుజ్యమాప్నుయాత్ ।
ప్రాతఃకాలే పఠేన్నిత్యం సర్వ దుఃఖోప శాంతయే ॥
పఠంతు చింతయేద్దేవీం సర్వాభరణ భూషితామ్ ॥
ఇతి శ్రీ లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం సంపూర్ణమ్।

## శ్రీ కనక ధారా స్తోత్రమ్

రచన: ఆది శంకరాచార్య

వందే వందారు మందారమిందిరానంద కందలం
అమందానంద సందోహ బంధురం సింధురాననమ్

అంగం హర్ణే పులకభూషణమాశ్రయంతీ । భృంగాంగనేవ ముకుళాభరణం తమాలమ్ ।
అంగీకృతాఖిల విభూతిరపాంగలీలా । మాంగల్యదాస్తు మమ మంగళదేవతాయాః ॥

ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః । ప్రేమత్రపా ప్రణిహితాని గతాగతాని ।
మాలాదృశోర్మధుకరీవ మహోత్పలే యా । సా మే శ్రియం దిశతు సాగర సంభవా యాః ॥

ఆమీలితాక్షమధిగ్యమ ముదా ముకుందమ్ । ఆనందకందమనిమేషమనంగ తంత్రమ్ ।
ఆకేకరస్థితకనీనికపక్ష్మనేత్రం । భూత్యై భవన్మమ భుజంగ శయాంగనా యాః ॥

బాహ్వాంతరే మధుజితః శ్రితకౌస్తుభే యా । హారావళీవ హరినీలమయీ విభాతి ।
కామప్రదా భగవత్తోపి కటాక్షమాలా । కళ్యాణమావహతు మే కమలాలయా యాః ॥

కాలాంబుదాళి లలితోరసి కైటభారేః । ధారాధరే స్ఫురతి యా తటిదంగనేవ ।
మాతుస్సమస్తజగతాం మహనీయమూర్తిః । భద్రాణి మే దిశతు భార్గవనందనా యాః ॥

ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావాత్ । మాంగల్యభాజి మధుమాథిని మన్మథేన ॥
మయ్యాపతేత్తదిహ మంథరమీక్షణార్థం । మందాలసం చ మకరాలయ కన్యకా యాః ॥

విశ్వామరేంద్ర పద విభ్రమ దానదక్షమ్ । ఆనందహేతురధికం మురవిద్విషోపి ।
ఈషన్నిషీదతు మయి క్షణమీక్షణార్థం । ఇందీవరోదర సహోదరమిందిరా యాః ॥

ఇష్టా విశిష్టమతయోపి యయా దయార్ద్ర । దృష్ట్యా త్రివిష్టపపదం సులభం లభంతే ।
దఅష్టిః ప్రహృష్ట కమలోదర దీప్తిరిష్టాం । పుష్టిం కృషిష్టమ పుష్కర విష్టరా యాః ॥

దద్యాద్దయాను పవనో ద్రవిణాంబుధారాం । అస్మిన్నకించన విహంగ శిశౌ విషణ్ణేః ।
దుష్కర్మఘర్మమపనీయ చిరాయ దూరం । నారాయణ ప్రణయినీ నయనాంబువాహః ॥

గీర్దేవతేతి గరుడధ్వజ సుందరీతి । శాకంబరీతి శశిశేఖర వల్లభేతి ।
సృష్టి స్థితి ప్రళయ కేళిషు సంస్థితాయై । తస్యై నమస్త్రిభువనైక గురోస్తరుణ్యై ॥

శ్రుత్యై నమో2స్తు శుభకర్మ ఫలప్రసూత్యై । రత్యై నమో2స్తు రమణీయ గుణార్ణవాయై ।
శక్త్యై నమో2స్తు శతపత్ర నికేతనాయై । పుష్ట్యై నమో2స్తు పురుషోత్తమ వల్లభాయై ॥

నమో2స్తు నాళీక నిభాననాయై । నమో2స్తు దుగ్ధోదధి జన్మభూమ్యై ।
నమో2స్తు సోమామృత సోదరాయై । నమో2స్తు నారాయణ వల్లభాయై ॥

నమో2స్తు హేమాంబుజ పీఠికాయై । నమో2స్తు భూమండల నాయికాయై ।
నమో2స్తు దేవాది దయాపరాయై । నమో2స్తు శార్ఙాయుధ వల్లభాయై ॥

నమో2స్తు దేవ్యై భృగునందనాయై। నమో2స్తువిష్ణోరురసి స్థితాయై।
నమో2స్తు లక్ష్మ్యై కమలాలయాయై। నమో2స్తు దామోదర వల్లభాయై॥

నమో2స్తు కాంత్యై కమలేక్షణాయై। నమో2స్తు భూత్యై భువనప్రసూత్యై
నమో2స్తు దేవాదిభిరర్చితాయై। నమో2స్తు నందాత్మజ వల్లభాయై॥

సంపత్కరాణి సకలేంద్రియ నందనాని। సామ్రాజ్య దానవిభవాని సరోరుహాక్షి।
త్వద్వందనాని దురితా హరణోద్యతాని। మామేవ మాతరనిశం కలయంతు మాన్యే॥

యత్కటాక్ష సముపాసనా విధిః। సేవకస్య సకలార్థ సంపదః।
సంతనోతి వచనాంగ మానసైః। త్వాం మురారిహృదయేశ్వరీం భజే॥

సరసిజనిలయే సరోజహస్తే। ధవళతమాంశుక గంధమాల్యశోభే।
భగవతి హరివల్లభే మనోజ్ఞే। త్రిభువనభూతికరీ ప్రసీదమహ్యమ్॥

దిగ్ఘస్తిభిః కనక కుంభముఖావసృష్ట। స్వర్వాహినీ విమలచారుజలాప్లుతాంగీమ్।
ప్రాతర్నమామి జగతాం జననీమశేష। లోకధినాథ గృహిణీమమృతాబ్ధిపుత్రీమ్॥

కమలే కమలాక్ష వల్లభే త్వం। కరుణాపూర తరంగితైరపాంగైః।
అవలోకయ మామకించనానాం। ప్రథమం పాత్రమకృతిమం దయాయాః॥

దేవి ప్రసీద జగదీశ్వరి లోకమాతః। కళ్యాణగాత్రి కమలేక్షణ జీవనాథే।
దారిద్ర్యభీతిహృదయం శరణాగతం మాం। ఆలోకయ ప్రతిదినం సదయైరపాంగైః॥

స్తువంతి యే స్తుతిభిరమీభిరన్వహం। త్రయీమయీం త్రిభువనమాతరం రమామ్।
గుణాధికా గురుతుర భాగ్య భాగినః। భవంతి తే భువి బుధ భావితాశయాః॥

సువర్ణధారా స్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మితం।
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం స కుబేరసమో భవేత్॥


లక్ష్మీ దేవి – కొల్హాపూర్